సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
సోమవారం 28 అక్టోబర్ 2024 : పేజీలు 8

## ఇరువురి మధ్య ఘర్షణ ... ఒకరికి తీవ్ర గాయాలు



రాయచోటి క్రైమ్, మేజర్ న్యూస్ ఆదివారం రాత్రి రాయచోటిలోని కొత్తపేట రామాపురం చౌడేశ్వరి దేవి ఆలయం సమీపంలో ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. గుండ్లపల్లి రమేష్ అనే వ్యక్తి బాలరాజు అనే వ్యక్తిపై దుర్భాషలాడుతూ మీదికి రావడంతో ఇదేమని ప్రశ్నించినందుకు బాలరాజు పై దాడికి దిగి గాయపరిచినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలియజేశారు. గాయపడిన బాలరాజును ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులకు సమాచారం సేకరించి దర్యాప్తు ప్రారంభించారు.

# మెడికల్‌షాపు వైద్యం

## ఎంత వరకు సమంజసం ?

బద్వేలు, మేజర్‌న్యూస్ : మీకు కడుపునొప్పి వస్తోందా... తల తిరిగి పోతుందా... నిద్రపట్టడం లేదా.. మందులు తెచ్చుకునేదెలా అని ఆందోళన చెందుతున్నారా.. అందుకు మీరేం కంగారు పడాల్సిన అవసరం లేదు డాక్టరును సంప్రదించాల్సిన పనే లేదు. మీ అనారోగ్యాలకు మందులు కావాలంటే మందులకి డాక్టర్ రిసిప్ట్, లేక పోయినా సరే మీకు ఇట్టే మెడికల్ దుకాణంలో నిర్వాహకులు ఇచ్చేస్తున్నారు. . పైగా మీకున్న ఆరోగ్య సమస్యను మెడికల్ దుకాణం సిబ్బంది చెబితే వారేడాక్టర్ అవతారము ఎత్తి ఏ మందులు వేసుకోవాలో వారే నిర్ణయించి రోజుకు ఎన్ని మాత్రలు వేసుకోవాలో చెప్పేస్తారు. బద్వేల్ వ్యాప్తంగా కొన్ని మెడికల్ దుకాణాలలో నిర్వాహకులు డాక్టర్ అవతారంతే వైద్య పరీక్షలు నిర్వహించి యథేచ్ఛగా మందుల అమ్మడం విశేషం.. ఈ విషయాలు తెలిసిన ఔషధ నియంత్రణ అధికారులు తూ..తూమంత్రంగా తనిఖీలు నిర్వహించి నామమాత్రపుకేసులు నమోదు చేసి ఆపై చేతులు దులుపుకొని పోవడం పరిపాటగా మారింది. ఇదే అదునుగా మెడికల్ షాప్ నిర్వాహకులు షాప్ నందు ఫార్మసిస్ట్ నియమించి అయన ద్వారా వినియోగదారులకు అమ్మకాలు చేపట్టాలి కానీ అందుకు భిన్నంగా బద్వేల్ నియోగవర్గ పరిధిలోని మెడికల్ షాప్ నిర్వాహకులే ఫార్మసిస్ట్ అవతారం ఎత్తి మందులు క్రయ. విక్రయాలు జరుపుతుంటారు. మెడికల్ షాపులు ఏర్పాటు చేసుకునేందుకు అధికారుల నుంచి అనుమతి వచ్చిన తరువాత అధికారుల ఆదేశాలు తుంగలో తొక్కి నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా బాధితులకు సొంత వైద్యం నిర్వ హించి మందులు విక్రయించడం వల్ల



అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతాయేమో అని ఆందోళనకు గురవుతున్నారు. నిజానికి ఏ మందులకైనా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఇస్తేనే మెడికల్ షాపుల నిర్వాహకులు మందులను ఇవ్వాలి. ఈ నిబంధనను ఏ ఒక్క మెడికల్ షాపు నిర్వాహకుడు పాటిస్తున్న దాఖలాలు లేవు. రోగి కానీ, అతని తాలూకా వ్యక్తిగాని వచ్చి ఫలానా మందులు కావాలంటే ప్రిస్క్రిప్షన్లే లెకున్నా ఇట్టే ఇచ్చేస్తున్నారు. ముఖ్యంగా కార్డియాలజీ, సైకియాట్రి, న్యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, అబార్షన్, డయాబెటిక్, బీపీ, సంబం ధించిన వ్యాధులకు రోగ తీవ్రత, వయసును బట్టిఎంత మేరడోసు వాడాలి డాక్టర్పరీక్షించినిర్ణయిస్తారు డాక్టర్ ఎన్ని మందులు రాశారో ఆ మేరకే మెడికల్ షాప్ నిర్వాహకులు మందులు ఇవ్వాలి. ఆ తర్వాత రోగి మరోసారి వచ్చి వాటిని కావాలని అడిగితే డాక్టర్ రాసిచ్చిన చీటి లేకుండానే మందులు ఇవ్వరాదనే నిబంధనలు 2లో

## అధికారులకు పండుగే... పండుగ

### అనుమతుల కోసం అష్ట కష్టాలు... డిపార్ట్మెంట్ కో రేటు

### తాత్కాలిక దుకాణాలకు అధికారుల దెబ్బ

### సంవత్సరానికి ఒక్కరోజు వచ్చే పండగంటూ బేరసారాలు

### ఆ అధికారికి ఇచ్చావు మాకెందుకు ఇవ్వరూ అంటూ వేధింపులు


**దీపావళి ఈ పండుగ పేరు చెబితే చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా దీపపు వెలుగులో బానా సంచాలు తెలుస్తూ ఆనందంగా గడిపిన క్షణాలు గుర్తొస్తాయి. అందుకే ప్రజలలో ఈ పండుగకు ప్రత్యేక ఆకర్షణ ఉంది. అయితే దీపావళి పండుగ అంటే ప్రజలతో పాటు ఇంకెవరికైనా ఎక్కువ ఆనందం కలిగిస్తుంది అంటే అది సంబంధిత అధికారులకు. దసరా మామూలు చూసి ఉంటారు కానీ దీపావళి అనుమతులు మామూలు చూస్తే మతి పోవాల్సిందే. తాత్కాలిక దుకాణాలకు అనుమతులు తీసుకోవాలని నిబంధనలు పేరుతో అధికారులు బాగానే వసూళ్లు చేసుకుంటు, కార్యాలయంలో చుట్టూ అనుమతుల కోసం తిప్పుకుంటున్నారని పలువురు దుకాణ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ దీపావళి పండుగ వచ్చిందంటే చాలు ఐదు రోజుల ముందే అధికారులకు పండగ మొదలవుతుంది. ఎందుకంటే తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేసుకుని టపాసుల అమ్ముకొని నాలుగు రూపాయలు వెనకేసుకోవాలనుకుని దుకాణానికి దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతుల పేరుతో అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. రెవెన్యూ శాఖ నుండి మొదలు పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ, విద్యుత్‌శాఖతో పాటు ఇందులో అనుమతి తీసుకోవలసిన అన్ని శాఖలు బహిరంగంగానే ఇంత కడితేనే 4లో

# అది ఏపీఐఐసీ బలుపు

### "నేటి దినపత్రిక సూర్య"తో న్యాయవాది కానాల విజయభాస్కరరెడ్డి ప్రత్యేక ఇంటర్వ్యూ

అన్నమయ్య జిల్లాలో హాట్ టాపిక్కుగా మారిన ఏపీఐఐసీ భాగోతంపై ప్రజలకు ఇప్పటికీ ఒక క్లారిటీ రాలేదు. తప్పు జరిగిందని అందరూ నమ్ముతున్నారు గానీ ఏ విధంగా జరిగిందో చాలామందికి అర్థం కావడం లేదు. ఈ పరిస్థితుల్లో రాజకీయపార్టీలు, అధికారులు ఇదే ఒరవడి కొనసాగిస్తారా, చల్లబడిపోతారా అనే అనుమానం కూడా ప్రజల్లో ఉన్నట్లు అర్థమవుతోంది. అందువల్ల ఈ కుంభ కోణంపై సమగ్ర సమాచారాన్ని ఈ విషయాన్ని వెలుగు లోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన న్యాయవాది కానాల విజయ భాస్కరరెడ్డిని ఇంటర్వ్యూ చేయడం ద్వారా తెలుసుకుందాం.



**ప్రశ్న : బోయినపల్లె ప్రాంతంలో ఏపీఐఐసీ సాగించిన బాగోతంపై మీకున్న క్లారిటీ మరొకరికి లేదు. ఎందుకంటారు?**

**జ.** ఏ మీడియా టచ్ చేయని ఈ సబ్జెక్టును మొట్టమొదటగా పట్టుకుంది మీరే కదా! క్లారిటీ రాకుండానే అంత వివరణాత్మక స్టోరీలు రాశారా? (నవ్వుతూ)

**ప్రశ్న : అంత పెద్ద విషయం జోలికి వెళ్లేటప్పుడు క్లారిటీ లేకుండా ఎలా వెళ్తాం గానీ మేము చెప్పేది మిగతా వాళ్ల గురించి.**

**జ.** ఇది వ్యవస్థలను నిర్వీర్యం చేసే దిశగా, ప్రభుత్వ సంస్థలే ప్రభుత్వాలుగా చెలామణీ అయ్యే దిశగా సాగిన పెద్ద కుంభకోణం. ఏపీఐఐసీ తన భూములను అన్యాక్రాంతం చేయడం అందరికీ తెలిసిన విషయమే. అలాంటివి చెబితే అందరికీ అర్థమవుతాయి. కానీ ఇది రికార్డు పరంగా మరొకరి కోసం ఏపీఐఐసీ అధికారులు చేసిన కబ్జా. కాస్త కఠినంగా చెప్పాలంటే వాళ్ల బలుపు. ఇంతవరకూ ఇలాంటిది ఎక్కడా విని ఉండరు కాబట్టే అర్థం చేసుకోవడం కష్టంగా ఉంటుంది.

**ప్రశ్న : మొత్తం సబ్జెక్టు వివరించగలరా?ఏపీఐఐసీకి భూములు ఎలా వస్తాయి, వాళ్లు వాటిని ఎవరికి, ఎలా కేటాయించాలి వంటివి.**

**జ.** మొదట తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే ఏపీఐఐసీ అంటే ప్రభుత్వం కాదు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం కోసం అనువుగా ఉంటుందని ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న ఒక 4లో

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలి

### ఏపీని క్రీడాహబ్‌గా తీర్చిదిద్దడం జరుగుతుంది

### రాయచోటి పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





వార్త 4లో

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక రాజీవ్ నగర్ కాలనీకి చెందిన షామీర్ అనే వ్యక్తి కుమార్తె షేక్ సానియా(21) ఇంటర్ విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రంగారావు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వేంపల్లె పట్టణ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో షామీర్ నివాసముంటున్నారు. ఆయనకు సానియా అనే కుమార్తె స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. అయితే మృతురాలు సరిగ్గా చదువుకోక పోవడమే కాక కాలేజీకి వెళ్లకూండా ఇంటి వద్దనే టివి చూస్తుడడంతో.. తండ్రి షామీర్ కళాశాలకు వెళ్లి బాగా చదువుకోవాలని మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన సానియా శనివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకొని చనిపోయింది. తండ్రి షామీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు.

# తల్లి, తండ్రి లేని విద్యార్థి కుమారి లాస్యకు రూ. 5200 ఆర్థిక సహాయం




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : మానవత నెల వారి సమావేశం ఆదివారం మానవత ప్రసిడెంట్ జయరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధులుగా డాక్టర్ భవ్య చరిత, రిటైర్డ్ ఎస్ ఓడిటి తేరా పుల్లారెడ్డి, మానవత జిల్లా ప్రతినిధి చేవ్వాకృష్ణా రెడ్డి, హాజరై విలువలతో కూడిన సంఘం మానవత సంస్థ అంటూ, సంస్థ అభివృద్ధి కి పలు చూచనలు, సలహాలను ఇచ్చారు.తల్లి, తండ్రి లేని విద్యార్థి కుమారి లాస్యకు రూ. 5200 ఆర్థిక సహాయం చేయడమైనది. చేవ్వా క్రిష్ణా రెడ్డి, మానవత సంస్థకు రూ. 25000లు ఇచ్చి శాశ్వత సభ్యత్వం స్వీకరించారు. వారికి మానవత సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.సమావేశానికి హాజరైన మానవత మూర్తులకు డి.వి కొండారెడ్డి మానవత ఛైర్మన్, అల్పాహారం ఏర్పాటు చేశారు. సభ్యులు సభ్యత్వ రుసుము అక్టోబరు నెలలోపు చెల్లించ వలసినదిగా తెలిపారు.

## మెడికల్ షాపు వైద్యం... ఎంతవరకు సమంజసం?

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నప్పటికీ అవేవీ పట్టించు కోకుండా ఇష్టానుసారంగా విక్రయాలు చేపడుతున్నారు. ఈ మధ్యకాలంలో కాలపరిమితి దాటిన మందులు, నకిలీ మందుల విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయని బద్వేలులో ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అలాగే రోగి అడిగిన మందు లేకపోతే దానికి బదులుగా మరో కంపెనీకి చెందిన మందులను నిర్వాహకులు అంటగడుతున్నారు. కానీ ఎలాంటి అవగాహన లేనివారు మెడికల్ షాప్ నందు పనిచేస్తున్నార అనే ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి. పొరపాటున అనుభవం లేని వారు సంబంధిత వ్యాధికి పొరపాటున కాలం చెల్లిన మందులు విక్రయిస్తే వేసుకున్నవారికి వ్యాధి తగ్గకపోగా, కొత్త వ్యాధులు భారిన పడతామనే ఆందోళనకు గురవుతున్నారు. దీంతో పట్టణంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న మెడికల్ దుకాణాలను డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు నిర్వహిస్తూ ఆయా దుకాణాలకు లైసెన్సు ఉందా, సర్టిఫికెట్ ఉన్న ఫార్మసిస్టు దుకాణం నిర్వహిస్తున్నారా అనే విషయాలతోపాటు, కాలం చెల్లిన మందుల విక్రయాలు జరుపుతున్నారా..? అనే దానిపై ఇకనైనా అధికారులు దృష్టి సారించి తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అని ప్రజలు గుసగుసలు ఆడుతున్నారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్ పట్టణంలోకి వచ్చిన చుట్టపు చూపుగా మెడికల్ షాపులు తనిఖీలు చేయడం అధికారులకు పరిపాటిగా మారిందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. మెడికల్ షాఫ్ యజమానులతో కుమ్మక్కై అక్కడే వాళ్లకు రావాల్సిన వాటా తీసుకొని అటే వెళుతున్నారు అధికారులకు డబ్బు ఇస్తే చాలు ప్రజలు ఏమైనా వాళ్లకి ఎటువంటి ఇబ్బంది లేదు ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే బద్వేలు కేంద్రంలో విచ్చలవిడిగా ఆర్‌ఎంపీ డాక్టర్లు వారే మెడికల్ షాపులు నిర్వహిస్తూ ఏమీ తెలియని అమాయకుల నుండి అధికంగా డబ్బులు గుంజుకుంటునారని పలువురు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనిఖీలు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

# పోరుమామిళ్లలో ఘనంగా పదసంచలన ప్రదర్శన



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (ఆర్ఎస్ఎస్) స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా సంబరాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో సుమారు 200 మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తల చేత పద సంచలన ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం పోరుమామిళ్ల గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఆవరణంలో సార్వజనిక ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కార్తీక్ కుమార్ హాజరయ్యారు. అలాగే, హిందూ చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పిన్నం వెంగళరావు ఈ కార్యక్రమానికి మార్గదర్శకత్వం వహించారు. ఆర్ఎస్ఎస్ వివిధ క్షేత్రాలకు చెందిన పలువురు కార్యకర్తలు సైతం ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామి ఉరుసు మహోత్సవం



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని ఎగువ తమల పల్లె గ్రామం లో వెలసిన ఉన్న శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామి వారి దర్గా నందు గత 47 సంవత్సరాల నుండి భక్తుల కోరికలు నెరవేరుస్తూ గ్రహ. భూత.. పిశాచముల కలవారికి బాధలను శరీరక మానసిక బాధలను తొలగిస్తూ భక్తుల యొక్కనీ రాజనములు అందుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామివారి ఉరుసు మహోత్సవ నేడు 28 వ సోమవారం తేదీన గంధం 29వ తేదీ మంగళవారం ఉరుసు రాత్రి 9 గంటలకు గొప్ప ఖవలి కలదు మౌలాలి స్వామి దర్గ నుండి పూల భాషకములతో రాత్రి 9 గంటలకు మేళ తాళాలతో ఊరేగింపు నేడు 28వ తేదీ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం కలదు అని గ్రామ ప్రజలు ఎస్బిబీ సైద్ మియా ఎస్ ఎం సైదా ఎస్పి పీరవలి పెద్ద మాబు ఎస్పీ సత్తార్ ఎస్ ఎం రసూల్ అహ్మద్ భాషా ఆర్వ కాజా ఎస్ ఎం అబ్దుల్ డీలరు షేక్ దాదా హయత్ సైద్ పీరా టెంట్ హౌస్, చికెన్ భాష, అలీ భాష, గ్రామ ప్రజలు తెలియజేశారు.

# భక్తీ శ్రద్ధలతో గంగమ్మ బోనాల జాతర



కడప సిటి, మేజర్ న్యూస్: నగరంలోని మాసాపేట సున్నపు రాళ్ల మిట్ట గాజుల వీధి, ఆకుల వీధిలో భక్తులు వృద్ధులు భక్తి శ్రద్దలతో గంగమ్మకు బోనాలు సమర్పించి ముక్కులు తిర్చుకోని కాయ కర్పరము ఇచ్చి జాతర వైభవంగా జరిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాలే నరసయ్య వెన్నం జనార్దన్ రావు జలతోటి జయకుమార్, ఉదయగిరి రాము, స్వర్ణ నాగ సుబ్బయ్య, బాలకృష్ణ, నాగభూషణం, కొమ్మలపాటి సుబ్బరాయుడు, ఎంద్రపల్లి చిన్న పాలెం రవి, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నందిశ్వరుని భారీ విగ్రహావిష్కరణ

### పెద్దసంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని నందిపల్లి గ్రామంలో నందిశ్వరుని భారీ విగ్రహావిష్కరణ చేశారు. ఆదివారం నందిపల్లి గ్రామ సర్పంచ్ మారం సులోచనమ్మ చేతుల మీదుగా ఈ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నందిపల్లి శివాలయం డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు 6.5 అడుగుల నందిశ్వరుని భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సొసైటీ అధ్యక్షుడు మారం శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. నందిపల్లి గ్రామానికి చిహ్నంగా నందిశ్వరుని విగ్రహం ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డ్వామా పీడీ యదుభూషణ్ రెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షుడు చంద్రఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామగంగిరెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీరామిరెడ్డి, కోశాధికారి రామలింగేశ్వర రెడ్డి, సభ్యులు ముతుకూరు రామాంజనేయరెడ్డి, తదితర సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# పేద కుటుంబానికి సరుకులు వితరణ

### మనం మన గ్రామం సేవా సమితి ఆధ్వర్యంలో సమాజ సేవ




వల్లూరు, మేజర్‌న్యూస్ : సమాజంలో మన వంతు సహాయం ఉండాలని ఒక గొప్ప సంకల్పంతో పేదవారికి అండగా మనం మన గ్రామం సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి నెల ఒక కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా 5వ ప్రోగ్రాం మండల పరిధిలోని వల్లూరు గ్రామం హరిజనవాడలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు వితరణ చేయడం జరిగింది, వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వరరెడ్డి, మనం మన గ్రామం సేవా సమితి సభ్యులు ఆధ్వర్యంలో లక్ష్మీదేవి ( చిట్టెమ్మ) కుటుంబానికి నెలకు సరిపడా సరుకులు ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా లేబాక నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆపదను గుర్తించి ఆపదలో ఉన్న వారికి సహాయ పడడం మానవత్వం అన్నారు, ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకొచ్చి మనిషిని ఆదుకోవాలని తెలియపరిచారు, ఈ కార్యక్రమంలో పెంచల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వేదారెడ్డి, సౌజన్య రెడ్డి, ఆంజనేయులు, (అంజి), చిట్టిబాబు, యుగంధర్ రెడ్డి, కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# భాగవత సప్తహా పఠనం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని గీతా మందిరంలో ఆదివారం భాగవత సప్తహ పఠనం చివరి రోజు నిర్వహించారు. వాటిలో భాగంగా తొండూరు మండలం కృష్ణం గారి పల్లి విశ్రాంతి ఉపాధ్యాయులు వి వెంకట్రామిరెడ్డి రుక్మిణి కల్యాణం ఘట్టం పై ప్రవచనం చేసారు. 7 రోజుల పాటు భాగవత సప్త హా పఠనం విజయ వంతం చేసిన పండితులు ప్రముఖులు ప్రజలు తదితరులకు పాల్గొన్నారు.

## 3న మెగా ఉచిత వైద్య శిబిరం

### మానవతా కన్వీనర్ మిన్నమరెడ్డి గంగిరెడ్డి




సుండుపల్లి మేజర్‌న్యూస్ మానవతా ఆధ్వర్యంలో నవంబర్ 3 వ తేదీన సుండుపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని మానవతా కన్వీనర్ మిన్నం రెడ్డి గంగిరెడ్డి పేర్కొన్నారు నెలవారి సమావేశంలో భాగంగా ఆదివారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3న జరిగే మెగా వైద్య శిబిరంలో స్త్రీలకు సంబంధించిన గైనకాలజిస్ట్ ఎముకలకు సంబంధించిన ఆర్థోపెడిక్ జనరల్ సర్జన్ డాక్టర్లు హాజరవుతారని కావున వైద్య శిబిరం గురించి ప్రజల కు తెలియజేయాలన్నారు అందరి కృషితో సంస్థలో 400 మంది చే సభ్యత్వం చేయించామని మానవతా సంస్థ చే సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రామస్వామి రెడ్డి సంస్థ నిర్వాహకులు రవీంద్రనాథ్ రెడ్డి శ్రీధర్ రెడ్డి హరికుమార్ భగీరథ రెడ్డి మహబూబాషా సురేష్ ఆచారి నరసింహులు శ్రీనివాసులు రెడ్డి పలువురు సభ్యులు పాల్గొన్నారు

## నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన కాజ్‌వే



సుండుపల్లి మేజర్‌న్యూస్ మండల పరిధిలోని రాయవరం రెడ్డి వారి పల్లి మార్గంలోని పించా నదిపై ఉన్న తాత్కాలిక కాజ్‌వే కొట్టుకు పోయింది గత రెండు రోజుల క్రితం పింఛ ప్రాజెక్టు నుండి కాలువలకు నీరు విడుదల చేయడంతో కుడి కాలువ నిర్మాణంలో ఉండడంతో కాలువ నిండి నీరు పించా నదిలో ప్రవహించడంతో రాయవరం రెడ్డివారిపల్లి మధ్యలో ఉన్న కాజ్‌వే కొట్టుకుపోయింది దీంతో రెడ్డివారి పల్లి బాలాజీ బిడికి వాయిలొడ్డు మాచి రెడ్డి గారి పల్లి హరిజనవాడ ప్రజలకు రాకపోకలు లేక చిన్నబిడికి మీదుగా సుండుపల్లెకు రాయవరంకు రావాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు గతంలో కూడా పించా ప్రాజెక్టు తెగిపోయి కాజ్వే మొత్తం కొట్టుకు పోయిందని మళ్లీ మరమ్మతులు చేసిన కాజ్వే కోతకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు

## వర్షం కురవాలని పూజలు వనభోజనాలు



సుండుపల్లె మేజర్‌న్యూస్ సుండుపల్లి మండలం పెద్ద బలిజపల్లి గ్రామస్తులు వర్షం బాగా కురవాలని, వరుణ దేవుడు కరుణించాలని, గ్రామస్తు లను చల్లగా చూడాలని గ్రామ ప్రజలందరూ వన భోజనాలు చేసు కుని ఒకపూట భోజనం చేశారు. సోమవారం గంగమ్మకు బలిదానం చేస్తారని తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నెల్లూరు జిల్లా ఉప్పరపల్లికి చెందిన మల్లికార్జున అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. మల్లికార్జున నందలూరు నుంచి రాజంపేటకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా రాజంపేట మండలం ఎస్. ఎర్రబల్లి సమీపంలో ఆదివారం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో 108 వాహనంలో ప్రథమ చికిత్స కొరకు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించక అక్కడి నిండి మెరుగైన చికిత్స కొరకు కడప రిమ్స్ కు తరలించినట్టు 108 సిబ్బంది తెలియజేశారు.

## చిట్లూరులో టిడిపి సభ్యత్వ నమోదు



రామాపురం మేజర్ న్యూస్: రాష్ట్ర రవాణా యువజనల క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు చిట్లూరు గ్రామంలో ఆదివారం ఆ గ్రామ నాయకులు గాలివీటీ సురేందర్ రెడ్డి దేవదర్శన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం పొందితే 2 సంవత్స రాలు ఐదు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు దీంతో తెలుగుదేశం పార్టీ టిడిపి కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు. టిడిపి సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజు అంత్యక్రియఖర్చులకు పది వేలు అందిస్తున్నారు కార్యకర్తల కుటుంబాలకు ఉపాధి విద్య వైద్యం పార్టీ సాయం అందిస్తున్నారు. దేశంలో ఏ పార్టీ కార్యకర్తలకు కల్పించని వసతులు టిడిపి కల్పించిందన్నారు టిడిపికి ఆవిర్భావం నుండి కార్యకర్తలే వెన్నుముక గా ఉంటున్నారని అన్నారు. కార్యకర్తలకు పార్టీఅండగా నిలవాలనే ఉద్దేశంతో పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నారా లోకేష్ పార్టీ సభ్యులకు ఎన్నో స్కీములు తీసుకురావడం జరిగింది అన్నారు. చిట్లూరు గ్రామంలో మొదటిరోజు 500మంది పార్టీ సభ్యత్వం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు ప్రజల నుండి పార్టీ సభ్యత్వం పొందడానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ ఐటీడీపీ ఛాంపియన్ మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి చిట్లూరుగ్రామ నాయకులు చెన్న కృష్ణారెడ్డి గణేష్ ధన ఓబులేష్ పాల్గొన్నారు.

## జెయెన్‌టియు కబడ్డీ జట్టుకు మిట్స్ విద్యార్థినులు ఎంపిక




కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు బి.టెక్ మూడవ సంవత్సరము (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్) ఇంజనీరింగ్ చదువుతున్న పి.ఇంధు మరియు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చదువుతున్న జె.జయశ్రీలు జెయెన్‌టియు యూనివర్శిటీ కబడ్డీ టీంకు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ ఎంపికలు చిత్తూరులోని శ్రీవెంకటేశ్వర కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో జరిగినట్లు, ప్రతిభ కనబరిచిన పి.ఇంధు మరియు జె.జయశ్రీలు యూనివర్సిటీ కబడ్డీ టీంకు ఎంపికయ్యారని,వీరు తమిళనాడు రాష్ట్రంలోని కారైకుడిలో గల అలగప్పా విశ్వవిద్యాలయంలో జరుగు ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో యూనివర్సిటీ తరుపున ఆడతారని ఆయన అన్నారు.ఎంపికయిన విద్యార్థిలను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## పలు మృతదేహాలకు నివాళులు అర్పించిన బత్యాల



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు మండలంలోని చియ్యవరం పంచాయతీ నడింపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత జోగినేని కామాక్షయ్య సతీమణి జోగినేని సుబ్బమ్మ, అలాగే వెంకటరెడ్డిపల్లి పంచాయతీ రాచపల్లికి చెందిన అడ్డూరి వెంకటయ్య, గుండాలపల్లి గ్రామనివాసి సింగిరి మూర్తి ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయా గ్రామాలకు వెళ్లి వారి మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయలు నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో గొల్లపల్లి కాలనీ

### - అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని వినతి

నిమ్మనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లి మండలం,రాచవేటివారిపల్లి గ్రామపంచాయతీ, గొల్లపల్లి కాలనీలో అనేక సమస్యలు తిష్ట వేశాయి. ప్రధానంగా మురుగునీటి కాలువలు లేకపోవడంతో రోడ్లపై నిలువవున్న మురుగునీటి పైనే ప్రజల రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ఈ పరిస్థితులు దృష్ట్యా స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి,ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.1983వ సంవత్సరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు మంజూరు చేసిన గొల్లపల్లి కాలనీలో గడిచిన 20 సంవత్సరాల కాలంగా సరైన మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందులో రోడ్లు, మురుగునీటి, కాలువలు లేక రోడ్లపైనే మురుగునీరు నిలిచి తీవ్రమైన దుర్గంధం,దుర్వాసన మధ్య రాకపోకలతో అనారోగ్యం బారిన పడుతున్నారు.గడిచిన కొన్నిరోజులుగా కోసిన వర్షాలు నేపథ్యంలో ఈ పరిస్థితులు మరింత సమస్యాత్మకంగా తయారయ్యాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత ప్రభుత్వ పాలనలో తమ సమస్యలను పరిష్కరించిన దాఖలాలు లేకపోగా,కూటమి ప్రభుత్వంలో పాలకులు అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన స్పందించిన పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోజు మురుగునీటి పైనే స్థానిక ప్రజలు,పశువులు రాకపోకలు సాగించవలసి ఉండడంతో ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇటీవల పల్లెపండుగ కార్యక్రమంలో శాసనసభ్యులు షాజహాన్ బాషా తమ గ్రామాన్ని సందర్శించడం జరిగిందని,ఆ సమయంలో సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లగా పరిష్కరించాలని అధికారులు ఆదేశించినా ఇప్పటి వరకు గ్రామం వైపు కన్నెత్తి చూసిన పరిస్థితులు లేవన్నారు.120 కుటుంబాలు తమ గ్రామంలో ఉన్నాయని తమ సమస్యలను సర్పంచ్, ఎంపీడీవో, స్థానిక పార్టీ నాయకులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగిం దని స్థానిక టిడిపి నాయకుడు గోపాల్ తెలిపారు. గత ప్రభుత్వంలో తాగునీటి సరఫరా ట్యాంక్ ఒక పర్యాయం కూడ శుభ్రపరిచిన దాఖలాలు లేవన్నారు. రాచవేటివారి పల్లి పంచాయతీకి చెందిన తమ గ్రామంలో ఉన్న గొల్లపల్లి కాలనీలో ఐదు వీధులకు రోడ్లు,మురుగు నీటి కాలువలు,వీధి దీపాలు మరియు గ్రామంలో ఇండ్లపై విద్యుత్ తీగలు వున్నాయిని విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి రోడ్డుపై విద్యుత్ లైన్ వచ్చేలా మార్చాలని మౌలిక వసతులు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మురుగు నీటి నిలువతో దోమలు సమస్య తీవ్రంగా ఉందని ఫాగింగ్ చేయాలని కోరుతున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఎంపిడిఓ, సర్పంచులు స్పందించి సమస్యలు పరిష్కారం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని ఆరోగ్యంగా జీవించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేతాజీ స్కూల్, రాయచోటి నందు 68 వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా, అండర్ 17 బాల, బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాయచోటి పట్టణం లో అండర్-17 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం ఎంత సంతోషంగా ఉందన్నారు. ఈనెల 27, 28, 29 మూడు రోజులు పాటు జరిగే కబడ్డీ పోటీలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరిం చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని విద్యార్థులు క్రీడలలో పాల్గొని రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి, మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని ఈ పోటీలలో ఓడినవారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాల న్నారు. క్రీడలలో మంచి నైపుణ్యం సంపాదించినట్లయితే ఆ క్రీడాకారుడు వారి ప్రాంతాలలోనే కాకుండ ఎక్కడికి వెళ్ళినా ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం విద్య ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాయచోటి పట్టణం జిల్లా కేంద్రానికి అనువుగా ఉన్నందున ఈ ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగిందని రాయచోటి పట్టణం ఎప్పటికీ జిల్లా కేంద్రంగానే స్థిర స్థాయిగా ఉంటుందన్నారు. రాబోయే రెండు సంవత్సరాలలో రాయచోటి పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. మన రాష్ట్రంలో జాతీయస్థాయి క్రీడా పోటీలు నిర్వహించి రాష్ట్రా న్ని క్రీడాఅబ్‌గా అభివృద్ధి చేయడం జరుగుతుం దన్నారు. గతంలో కొంతమంది దొంగ సర్టిఫికెట్లు తెచ్చుకొని వ్యాయామ ఉద్యోగాలు పొందేవారని ఈ ప్రభుత్వం లో అలాంటి దొంగ సర్టిఫికెట్లు పొందేం దుకు వీలు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాయ చోటి పట్టణంలో అన్ని కార్యక్రమాలకు వేదికగా ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావడం జరుగుతుందన్నారు. మూడు రోజులపాటు జరిగే కబడి పోటీలలో 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినదాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. సభా కార్యక్రమా నికి ముందుగా ప్రార్థనాగీతం, జాతీయ పతాక ఆవిష్కరణలతో కార్యక్రమాలకు శ్రీకారం చుటారు. కార్యక్రమానికి హాజరయిన అతిథులు క్రీడా జ్యోతి వెలిగించి క్రీడోత్సవాలను ప్రారంభించారు. అనంతరం 13 జిల్లాల నుండి వచ్చిన క్రీడా కారుల గౌరవ వందనం మంత్రి స్వీకరించి, తదనంతరం కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టు కున్నాయి.

# అధికారులకు పండుగే...పండుగ

(మొదటి పేజీ తరువాయి)



అనుమతులు ఇస్తామని చెబుతుండటంతో మొదట అవాక్కైనా , వేరే దారి లేకపోవడంతో బేర సారాలు ఆడి అయిన ఎంతో కొంతకి తెగ్గొట్టి అనుమతులు తీసుకుని వెళ్తున్నారు. మరి అనుమతులు ఇవ్వడానికి నానా హంగామాల పేరుతో వసూలు చేస్తున్న అధికారులు రేపు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరి మీద ఉందో లేదో వస్తారో తెలియదు కానీ ప్రస్తుతం అయితే జిల్లాలోని అనుమతులు ఇవ్వాల్సిన అన్ని కార్యాలయాలలో జోరుగా బేరసారాలు కొనసాగుతున్నాయి.

**ఇది మామూలే**

ఇలా దుకాణదారులను వేధించుకొని అనుమతులు పేరుతో ఎందుకు డబ్బులు వసూలు చేస్తున్నారనే ప్రశ్నకు ఇది ప్రతి ఏడాది జరిగే షరా మామూలు కార్యక్రమమే అని, సంవత్సరానికి ఒక్కసారి మా దగ్గర అనుమతుల కోసం వచ్చిన వారికి ఆ మాత్రం మేము వసూలు చేసుకోకపోతే ఎలా అనే విధంగా కొందరు అధికారులు మాట్లాడుతుండడం చూస్తుంటే దీపావళి ధమాకా అధికారులకు తప్ప సామాన్యులకు లేదని ఇట్టే అర్థమవుతుంది. అధికారులకు సమర్పించుకొని, టపాసులు తెచ్చుకొని వాటిని అమ్మి లాభం పొందాలంటే కచ్చితంగా భారీ ధరలకు ప్రజలకు టపాసులు అమ్మాల్సిన పరిస్థితి వస్తుందని, అందుకే ప్రతి ఏడాది దీపావళి టపాసుల రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయని పలువురు తెలియజేస్తున్నారు. మొత్తానికి దీపావళి పండుగ అధికారులకు బాగానే కలిసి వస్తుంది అని చెప్పాలి.

**పండుగ రోజు మామూల్లే**

ఇప్పుడు అనుమతుల కోసం దుకాణదారులు అధికారులకు తమకు తోచినంత సమర్పించుకున్న పండగ రోజు మాత్రం అన్ని శాఖల అధికారులకు తిరిగి ఉచితంగా టపాసులు సమర్పించుకోవాల్సిందే. క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరూ దీపావళి బాగానే జరుపుకుంటారు. మరి దుకాణదారుల కుటుంబాలలో కూడా దీపావళి జరుపుకోవాలంటే అనుమతులు ఇచ్చేందుకు వేధింపులు ఆపాలని పలువురు కోరుతున్నారు. ఈ సారైనా దుకాణ దారులకు కనీస ఆదాయం వస్తుందో లేక మామూళ్లకే మొత్తం ఊడ్చుకు పోతుందో చూడాలి.

# మిట్స్ కళాశాలలో సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరీక్ష

కురబలకోట, మేజర్న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదన పల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు విద్యార్థులకు మరియు అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్ లెర్నింగ్ (ఎన్.పి.టీ.ఈ.ఎల్) మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరిక్షను కళాశాలలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఆదివారం వరకు కళాశాల ప్రాంగణంలో నిర్వహించారని,ఈ ఆన్లైన్ పరీక్షకు 3,812 మంది నమోదు చేసుకోగా 3,734 మంది మూడురోజులపాటు హాజరయినట్లు ఆయన అన్నారు.వివిధ సబ్జెక్టులలో ఆన్లైన్ పరీక్షలను ఎన్.పి.టీ.ఈ.ఎల్ వారు సంవత్సరానికి రెండు పర్యాయాలు నిర్వహిస్తారని ఆయన అన్నారు.ఈ పరీక్షల లో ఉతీర్ణులయిన విద్యార్థులకు అధ్యాపకులకు ఆన్లైన్ సర్టిఫికెట్‌ను ఎన్‌పిటీఈఎల్ వారు అందజేస్తారని, ప్రతి ఏటా తమ విద్యార్థులు అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారని ఆయన వెల్లడించారు.

# చిన్నారి వేమన రూహీనీని ఆశీర్వదించిన కస్తూరి




రైల్వేకోడూరు, మేజర్న్యూస్ రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబుల వారిపల్లి మండలంలోని బి.కమ్మపల్లిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబుల వారిపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చప్పిడి రమేష్ బాబు మేన కోడలు 5 వ జన్మదినం సందర్భంగా రాజ్ కన్వెన్షన్ నందు పాల్గొని చిన్నారి రూహీనీని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వ నాథ నాయుడు ఆశీర్వదించారు. కార్యక్రమంలో కస్తూరి విశ్వనాథ నాయుడుతో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు, ప్రముఖ న్యాయ వాది కేజేపి రెడ్డయ్య, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, మాజీ ఎంపీటీసీ జోగినేని మనీ, మాజీ ఉపసర్పంచ్ నార్జాల హేమరాజ్, యువ నాయకులు పోతురాజు నవీన్, మాజీ సర్పంచ్ ముక్కర శంకరయ్య, రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు పులెల రమేష్, రైల్వే కోడూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్రతోటి సురేష్, పెనగలూరు మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు గంగాధర్, మాజీ సర్పంచ్ బత్తిన గంగయ్య యాదవ్, బూత్ ఇంచార్జ్ సత్య, చాకిరేవు కోన నీటిసంఘం మాజీ అధ్యక్షులు సుబ్బరాఘవులు నాయుడు, కాంట్రాక్టర్ పాములపాటి ప్రసాద్ నాయుడు

# అది ఏపీఐఐసీ బలుపు

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేషన్. అందరికీ సులువుగా అర్థం కావాలంటే ప్రభుత్వానికి అల్లుడి లాంటిది అనుకోండి. దీనికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తుంది. దాంతో ఏపీఐఐసీ వాళ్లు పారిశ్రామిక అభివృద్ధి సాధించే పనులు చేయాలి. అందులో భాగంగా ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేస్తారు. అందుకోసం తనకు ఏ ప్రాంతంలో ఎంత భూమి కావాలో వివరిస్తూ ప్రపోజల్ పెడతారు. వాళ్లు అడిగింది ప్రభుత్వ భూమి అయితే ఆ భూమి ఇంత విలువ చేస్తుంది, ఆ డబ్బులు కట్టి కొనుక్కోండి అని ప్రభుత్వం చెబుతుంది. బేరం కుదిరితే ప్రభుత్వం ఒక జీవో ద్వారా ఆ భూములను ఏపీఐఐసీకి కేటాయిస్తుంది. అదే ప్రైవేటు భూములను కావాలని ఏపీఐఐసీ కోరితే ప్రభు త్వం ఆ భూమిని ప్రైవేటు వ్యక్తుల దగ్గర సేకరించి ఏపీఐఐసీకి కేటాయిస్తుంది. ఆ తర్వాత వాళ్లు ప్లాట్లు వేసి పరిశ్రమలు నెలకొల్పాలనుకునే వారి వద్ద నుంచి డీపీఆర్(డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్) తీసుకుం టుంది. ఇందులో ఏ పరిశ్రమ పెడతారు, ఎంతమందికి ఉపాధి చూపిస్తారు ఇలాంటి అన్ని వివరాలు ఉంటాయి. ఓకే అనుకుంటే వాళ్లకు భూమి కేటాయిస్తారు. కానీ బోయినపల్లెలో అలా జరగలేదు. ఖాళీగా ఉన్న స్థలం అంతా తమదే నన్న ట్లు ఏపీఐఐసీ నడుచుకుంది. అడిగితే చాలన్నట్లు అక్రమార్కులు నడుచుకున్నారు.

*ప్రశ్న : భూమి మీద హక్కు లేకుండా ఏపీఐఐసీ వాళ్లు ఎలా రిజిస్ట్రేషన్ చేసిచ్చారు? సబ్ రిజిస్ట్రార్ ఎలా ఓకే చేశారు?*

**జ.** ఇక్కడ డబ్బు పని చేసింది.

*ప్రశ్న : అంటే మీ ఉద్దేశం సంబంధిత అధికారులు అందరూ లంచం తీసుకునే ఈ పనులు చేశారంటారా?*

**జ. ఔను.**

*ప్రశ్న : రెండక్షరాల్లోనే సమాధానం చెప్పేస్తున్నారు. కొంచెం వివరంగా చెప్పొచ్చు కదా?*

**జ.** మరో అక్షరం కూడా అవసరం లేదు.

*ప్రశ్న : బోయినపల్లెలో ఇండస్ట్రియల్ పార్కే లేదని మీకెందుకు అని పించింది? ఎలా నిగ్గు తేల్చగలిగారు?*

**జ.** మీ జర్నలిస్టే చెప్పాడు. ఆశ్చర్యపోయి అక్కడ చూస్తే పరిశ్రమలు లేవు. ఆర్టీఐ కింద ఏపీఐఐసీ జోనల్ మేనేజరుకు లెటరు పెట్టాను. పరిశ్రమలకు సంబంధించి చాలా వివరాలు అడిగాను. ఏయే పరిశ్రమలున్నాయి, ఎంత మందికి ఉపాధి కల్పిస్తున్నాయి, వాళ్లకు జీతాలు ఎంత ఇస్తున్నారు, వసతులు ఎక్కడ కల్పించారు, పంచాయతీకి పన్ను ఎంత కడుతున్నారు ఇలా చాలా ప్రశ్నలు అడిగాను. ఆయన వీటన్నింటికీ సమాధానం చెప్పలేక అక్కడ ఇండస్ట్రియల్ పార్కే లేదని సమాధానం ఇచ్చాడు. మీ జర్నలిస్టు మిత్రులు, నేను, మా తమ్ముడు కలిసి శోధిస్తే డాక్యుమెంట్లతో సహా బాగోతం బట్టబయలైంది.

*ప్రశ్న : ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నారా?*

**జ.** మీ ఆస్తులను మీ అల్లుడు అమ్మేస్తే మీరు, మీ కొడుకులు గమ్మునుం టారా? ఇదీ అంతే!

*ప్రశ్న :అల్లుడు బలవంతుడై పడదోసి తన్నేవాడైతే ఏం చేస్తాం. గమ్మనుండాల్సిందే కదా?*

**జ.** కరెక్టుగా చెప్పారు(నవ్వుతూ). కానీ ఇక్కడ అల్లుడు (ఏపీఐఐసీ) ఆఫ్టరాల్ కదా? కాబట్టి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. సీఎం చంద్రబాబు నాయుడు ఇలాంటి వాటిని అస్సలు ఎంకరేజ్ చేయడనే అందరూ నమ్ముతారు. పైగా లోకేష్ యాక్టివ్‌గా ఉన్నాడు. పవన్‌కళ్యాణ్ చాలా స్పీడుగా ఉన్నారు. స్టేట్లో బీజేపీ వీక్‌గా ఉన్నా రాజంపేటలో బలమైన యువనాయకత్వం ఉంది. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఈ కుంభకోణానికి ఆద్యుడైన వ్యక్తికి తన పార్టీ కూడా మద్దతుగా నిలిచే పరిస్థితి కానరాలేదు. స్థానిక ప్రజల్లో అతనిపై తీవ్రమైన వ్యతిరేకత ఉంది. ఆయన కాలేజీలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం, యాక్సిడెంట్లలో చనిపోవడం వంటి దుర్ఘటనలపై విద్యార్థి సంఘా లకు ఏవో అనుమానాలు ఉన్నట్లు అనిపిస్తోంది. అందుకే వాళ్లు ఈ విషయంలో యాక్టివేట్ పార్ట్ తీసుకుంటున్నారు. మేము కూడా మా దగ్గరున్న ఆధారాలతో సబ్ కలెక్టరుకు ఫిర్యాదు చేశాం. కంప్లయింట్ వివరంగా ఉందని, తన పని తాను తప్పకుండా చేస్తానని ఆమె కూడా స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ చర్యలు తీసుకోకపోతే ఫైనల్‌గా కోర్టులు ఉండనే ఉన్నాయిగా. మా పని మేము చేస్తాం.

న్యాయవాదితో మాట్లాడాక పరిశ్రమల ఏర్పాటు కోసం ఏర్పాటైన ఏపీఐఐసి పక్కదారి పట్టినట్లు స్పష్టంగా అర్థం అవుతోంది.

# ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం



మైదుకూరు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, రైతు సంఘం నాయకులు మైదుకూరు పట్టణ పరిధిలోని నేషనల్ హైవే 40 నందు ఉల్లి రైతులను కలవడం జరిగింది , రైతులు ఉల్లిగడ్డలను బాగా ఆరబెట్టి సంచులకు నింపి క్వింటాల్ రూ. 1000 లకు కొనే నాధుడు లేక చాలా అద్వాన్న పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, వర్షాలకు పంట దెబ్బతిని సరియైన దిగుబడులు రాలేదని రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో మే నెల చివరిలో, జూన్ నెల చివరిలో రెండు అదనులుగా మైదుకూరు నియోజకవర్గం, జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాలలో 5000 ఎకరాలకు పైబడి ఉల్లి పంటను వేయడం జరిగిందని, మే నెల చివరిలో వేసిన పంట మంచి దిగబడి తో పాటు, మంచి ధర 3000 – 3,500 దక్కడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చులు పోను అదనంగా రావడం జరిగిందని దీనితో రైతులు చాలా సంతోషపడ్డారని ఈ సంతోషం చాలా రోజులు నిలవలేదని జూన్ నెల చివరిలో వేసిన ఉల్లి పంట వర్షాలకు దెబ్బతిని సరైన దిగుబడి రాక, దానికి తోడు ఏకకాలంలో క్వింటాల్ 1000 రూపాయలకు ధర పడిపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కావున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి విదేశీ ఎక్స్పోర్టు నిషేధాన్ని వెంటనే ఎత్తి వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షులు చిలుంగారి పెద్ద పుల్లయ్య, మైదుకూరు రైతు సంఘం నాయకులు ఎన్ సుబ్బారెడ్డి, కొమ్మినేని లక్ష్మయ్య, రైతులు కొట్టే రామ్మోహన్, కుర్ర సుబ్బరాయుడు, భూమిరెడ్డి పెద్దల రెడ్డి గారి వెంకటరమణ, శ్రీనివాసులు, శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు




కలసపాడు, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గంలోని కలసపాడు మండలం ప్రకాశం జిల్లా సరిహద్దులలో ఉండటంతో ప్రభుత్వ అధికారులు ఈ ప్రాంత ఆర్ అండ్ బీ రోడ్లపై ఏ ఒక్క అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని పోరుమామిళ్ళ గిద్దలూరు ప్రధాన రహదారిలో పిడుగుపల్లె గ్రామం వద్ద టెలిఫోన్ లైన్ కోసం తవ్విన గుంటలో గత రెండు రోజుల క్రితం బైకు యాక్సిడెంట్లో పుల్లారెడ్డిపల్లికి చెందిన ఓ యువకుడు మృతి చెందగా రామాపురం కు చెందిన మరో యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కలసపాడు మండలంలోని శంఖవరం ముద్దం వారి పల్లె మధ్యలో గత ఆరు మాసాలకు క్రితం పురాతన మోరి వర్షానికి కూలడంతో అమోరికి మరమ్మతులు చేయ వలసిన అధికారులు కులబడిన మోరి పై కొంత మట్టి వేసి పట్టించుకోకుండా వదిలేయడంతో వాహనదారులు ప్రయాణికులు పలు ఇబ్బందులు పడుతున్నామని ఎవరికి చెప్పుకోవాలో మా బాధలంటూ ప్రయాణికులు వాపోతున్నారు. శంకవరం నుండి కలసపాడు చేన్ను పల్లె రహదారి అదేవిధంగా కలసపాడు నుండి రెడ్డిపల్లి వరకు గుంతలమయమైన రహదారులపై ఏ ఒక్కరూ దృష్టి నిలిపక పోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పలు అవస్థలు పడుతున్నామని ఆర్ అండ్ బి అధికారులు లేదా గ్రామీణా భివృద్ధి శాఖ అధికారులు గానీ పట్టించుకోవడం లేదని గ్రామీణ ప్రజలు అవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైె నా ఆర్ అండ్ బీ అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సినదే.

# ప్రాణాలను కాపాడడం అంటే మానవత్వాన్ని జాగృతం చేయడం

## బీరం సుబ్బారెడ్డి



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట లోని బీరం పాఠశాల ఆవరణలో ఆదివారం రోజున నిష్ణాతులైన వైద్యులచే వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం డాక్టర్ నవీన్ ప్రసాద్ (నవీన్ న్యూరో కేర్ కడప), డాక్టర్ నవీన్ కుమార్ (సిఎంసి వేలూరు) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని వారి యొక్క ఆరోగ్యపరమైన సందేహాలను వైద్యులను అడిగి నివృత్తి చేసుకున్నారు. డాక్టర్లు విద్యార్థులందరికీ సి.పి.ఆర్ మీద శిక్షణ ఇచ్చారు. గుండె పోటు వచ్చినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో చేసే హృదయ శ్వాస కోసం పునర్జీవం(సి.పి .ఆర్)పైన అవగాహన కల్పించి,అత్యవసర పరిస్థితుల్లో గుండెపోటు వచ్చినప్పుడు వారికి ఎలా సిపిఆర్ ఎలా చేయాలో దృశ్యా నుభవంగా వివరించారు. అనంతరం బీరం విద్యాసంస్థల కరస్పాండెంట్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇక్కడికి విచ్చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్యానికి మంచి సలహాలు సూచనలు అందించి, సిపిఆర్ పైన విద్యార్థులకు అవగాహన కల్పించడం అనేది సమాజ సం క్షేమానికి అమూల్యమైనదని డాక్టర్లను అభినందించారు. దీనిని విద్యా ర్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం బీరం విద్యాసంస్థల చైర్పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ విద్యా ఆరోగ్య సంరక్షణ అనేది విద్యార్థుల భవిష్యత్తుకు ఒక తరగతి లాంటిదని, ఈరోజు విద్యార్థులు నేర్చుకున్న సి.పి.ఆర్ వంటి నైపుణ్యాలు అత్యవసర పరిస్థితుల్లో ఎవరికైనా వారు సహాయం అందివ్వగలరు అన్నారు. బీరం విద్యాసంస్థల డైరెక్టర్ బీరం స్వాతి శ్రీకాంత్ గారు, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థికి ఆరోగ్య సంరక్షణ పైన ప్రేరణ కలిగి ఎంతో మంది భవిష్యత్తులో మా బీరం విద్యాసంస్థల నుండి డాక్టర్లు తయారవుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీరం పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్ గార్లు విద్యార్థులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడంలో సహకారం అందించారు. అదనంగా జూనియర్ డాక్టర్లు రమణి, మేరీ విద్యార్థులకు సిపిఆర్ ఎలా చేయాలో నేర్చుకునే శిక్షణలో సహాయం అందించారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చెన్నూరులో భారీ పథ సంచలన్ (కవాతు ర్యాలీ)





చెన్నూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పాటై వంద సంవత్సరాలు కావడంతో అర్ఎస్ఎస్ చెన్నూరు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం చెన్నూరులో స్వయం సేవకులు భారీ పథ సంచలన యాత్ర(కవాతుర్యాలీ)నిర్వహించారు. మధ్యాహ్నం ప్రారంభమైన ఈ కవాతును స్థానిక సంకీర్తన రామాలయం నుంచి పుర వీధుల గుండా చెన్నూరులోని కొత్త రోడ్డు మీదుగా అరుంధతి నగర్,బెస్త కాలనీ,గాంధీ నగర్,సరస్వతి నగర్ మీదుగా ఆర్ఎస్ఎస్ ఘణవేషనను ధరించి స్వయం సేవకులు ర్యాలీ(యాత్రని) రామాలయం వరకు సాగించారు. పురవీధులలో కవాతు ర్యాలీ చేస్తున్న స్వయం సేవకులకు మహిళలు,చిన్నారులు మిద్దెల పై నుండి పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. చివరగా రామాలయంలో ర్యాలీ ముగిసింది. చిన్నపిల్లలు సైతం చాలా ఉత్సాహంగా శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రధానవీదులలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ సీఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో పోలీసులతో గట్టి బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీని నిరంతరం సీఐలు,ఎస్ఐలు పర్యవేక్షించారు. అనుకున్నదానికన్నా భారీసంఖ్యలో సంఘసేవకులు పాల్గొని శోభయాత్రలకు విజయవంతం చేశారు.

# ఛలో విజయవాడ కరపత్రాలు విడుదల



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకి ఉందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధుల మహాసభను ఏపీ ఎంఆర్పిఎస్ 11వ రాష్ట్ర సందర్భంగా 11 నవంబర్ 2024 తేదీన విజయవాడలోని హనుమంతరావు గ్రంథాలయంలో ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడునని ఆదివారం చిలమకూరు ఇందిరా కాలనీ డప్పు చర్మ కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం మాదిగ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి జయప్రదం చేయాలని వాడ వాడల కరపత్రాలు విడుదల చేస్తూ కార్యచరణ చేస్తున్నామన్నారు. దండు వీరయ్య మాదిగ నాయకత్వంలో రాష్ట్రాల ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారులు సహదేవుడు మాదిగ, రాష్ట్ర ఎంఈఎఫ్ అధ్యక్షుడు శివరాం మాదిగ, యర్రగుంట్ల మండల అధ్యక్షుడు బూసుపాటి రామాంజనేయులు మాదిగ, చిలమకూరు గ్రామం మాదిగ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల కట్టడిలో సి.సి కెమెరాల పాత్ర కీలకం

## జిల్లాలో వ్యాపారులు సి.సి కెమెరాలను ఏర్పాటు చేసుకుని పోలీస్ శాఖకు సహకరించాలి
## మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులకు అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్.పి




కడప క్రైం, మేజర్‌న్యూస్ : నేరాలను నిరోధించడంలో, నేరస్థులను గుర్తించి అరెస్ట్ చేయడంలో సి.సి కెమెరాల పాత్ర కీలకమైనదని, షాపుల, వినియోగదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని వ్యాపారులు తమ వంతు సామాజిక బాధ్యతగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకుని పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు సూచించారు. ఆదివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని వివిధ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ వ్యాపారులకు సి.సి కెమెరాల ప్రాధాన్యతను వివరించారు. ఏ.పి పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ 2013 మేరకు వంద అంతకంటే ఎక్కువ మంది గుమికూడే ప్రదేశాలలో సి.సి కెమెరాల ఏర్పాటు తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. మునిసిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఈ చట్టం వర్తిస్తుందన్నారు. రికార్డయిన సి.సి ఫుటేజ్ వీడియోలు 30 రోజులపాటు నిల్వ ఉండేలా చూడాలని తెలిపారు. గత వారం రోజుల వ్యవధిలో సి.సి కెమెరాల వల్ల మూడు కేసులను ఛేదించడం జరిగిందని తెలిపారు. గత నెల రోజుల వ్యవధిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న షాపుల సి.సి కెమెరాలను రోడ్డు వైపు తిప్పి ఉంచాలన్న పోలీస్ శాఖ సూచన మేరకు దాదాపు 1700 సి.సి కెమెరాలను రోడ్డు వైపు తిప్పడం సత్ఫలితాలు ఇచ్చిందని ఎస్.పి తెలిపారు. బాలుడు కిడ్నాప్ అంటూ వచ్చిన ఫిర్యాదుపై విచారణలో అది ఫేక్ కిడ్నాప్‌గా తేలిందన్నారు. కడప నగరంలో ఓ వ్యక్తిపై దాడి కేసులో ద్విచక్ర వాహనాల నెంబర్లు, నిందితుల ఆనవాళ్లను గుర్తించడంలో సమీపంలోని షాపుల సి.సి కెమెరాలు ప్రధాన పాత్ర పోషించాయన్నారు. ఓ చైన్ స్నాచర్‌ను అరెస్ట్ చేయడంలో కూడా సి.సి కెమెరాలు కీలకంగా వ్యవహరించాయని ఎస్.పి తెలిపారు. జిల్లా అంతటా రెండు నెలల వ్యవధిలో వీలైనన్ని సి.సి కెమెరాలను ఏర్పాటు చేసుకుని నేర రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ బి.హేమ కుమార్, కడప వన్ టౌన్ సి.ఐ రామకృష్ణ, టూ టౌన్ సి.ఐ నాగార్జున, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మధుమల్లేశ్వర రెడ్డి, జిల్లాలోని క్లాత్ మర్చంట్స్, గోల్డ్ షాప్స్, ఫాన్సీ, కిరానా, లారీ అసోసియేషన్, ఆయిల్ మిల్, బిల్డింగ్ వర్కర్స్, ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసిడ్స్, వారు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై పోరాడుతా

## బికేఎస్ రాష్ట్ర అధ్యక్షులు సహదేవ రెడ్డి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: అన్ని రంగాల్లో రైతులను చైతన్యపరిచి వారి అభివృద్ధికి పాటుపడతానని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి సహదేవరెడ్డి అన్నారు రాజుపాళెం మండలం కూలూరు గ్రామానికి చెందిన ఉమ్మడి సహదేవ రెడ్డి గత కొన్ని ఏళ్లుగా రైతు సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారు కడప జిల్లా బి కే ఎస్ అధ్యక్షులుగా ఉన్న సహదేవరెడ్డి మంచి సేవలు అందించారు ఆయన సేవలు గుర్తించి ఆదివారం విజయవాడలో జరిగిన భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర మహాసభల్లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మూడేళ్ల పాటు బికేఎస్ లో రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జాతీయ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం అధికారులపరంగా పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. ప్రధానమంత్రి పసల బీమా యోజన లో పంటల బీమా మొత్తంలో రైతు వాటను తగ్గించి సన్న చిన్నకారు రైతులకు ఆర్థిక భారం పడకుండా చూడాలన్నారు రైతు వాటాను 0.5 శాతానికి తగ్గించాలన్నారు లోపా భూయిష్టంగా జరిగిన భూరి సర్వేను దానికి అనుగుణంగా జారీచేసిన పాస్ పుస్తకాలను రద్దు చేయాలన్నారు నూతనంగా సర్వే జరిగే వరకు పాత పాసు పుస్తకాలను అమల్లో ఉండేటట్లుగా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు కౌలు రైతులకు న్యాయం జరగాలన్నారు అందుకు అనుగుణంగా చట్టంలో కొన్ని మార్పులు చెయ్యాలి అని అన్నారు.వంట కాల్వలను ఆధునికరించి చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందించాలన్నారు బికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏలూరు జిల్లాకు చెందిన పత్తి రాజును ఎన్నుకున్నట్లు తెలిపారు రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సహదేవరెడ్డిని జిల్లా రైతు సంఘాల నాయకులతోపాటు భారతీ కిసాన్ సంఘ్ రాజుపాళెం మండల శాఖ అభినందనలతో ముంచెత్తారు విజయవాడలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో బికేఎస్ జాతీయ నాయకులు జలగం కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి, దోనూరు రాము,రాష్ట్రనాయకులు రాఘవులు చంద్రశేఖర్ రెడ్డి రాంబాబు అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.


# వంటగ్యాస్ లీకై రూ.20 వేలు నష్టం



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లి గ్రామం ఒక ఇంట్లో వంటగ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. దీంతో రూ.20 వేలు నష్టం వాటిల్లింది. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందడంతో అక్కడి చేరుకుని మంటలను అదుపు చేశారు. వివరాల్లోకి వెళితే ఆదివారం ఆ గ్రామానికి చెందిన గిరిధర్ రెడ్డి ఇంటిలో వంటగ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అక్కడ ఉన్న వంట సామాగ్రి కాలి బూడిద అయ్యాయి. అగ్నిమాపక అధికారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గ్యాస్ లీకైనా వెంటనే రెగ్యులేటర్ ఆపివేయాలని, గ్యాస్ లీక్ అయిన ప్రదేశంలో తడిగా ఉన్న సంచి పట్టను కప్పాలని సూచించారు. గ్యాస్ పైప్ కాలం చెల్లి మెత్తపడిన కారణంగా గ్యాస్ లీకైందని, సమయానికి తమ సిబ్బంది వెళ్లి మంటలు అదుపు చేశారన్నారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది సంజీవరెడ్డి, హరిబాబు, శివకుమార్, జాన్ కుమార్ పాల్గొన్నారు.

# మానవత సేవలు అభినందనీయం

## యువనేత తుషార్ నాగిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వివిధ సేవలు అభినందనీయమని వైఎస్సార్‌సీపీ యువనేత సింగారెడ్డి తుషార్ నాగిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన మానవత మాసాంతర సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉత్తమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న మానవత సంస్థకు ఏ సహాయ సహకారాలు అందించేందుకైనా సిద్ధంగా ఉంటానన్నారు. అనంతరం మానవత ఆధ్వర్యంలో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే మానవత ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ఈనెల ఆఖరులోపు పూర్తి చేసి వచ్చే నిధులను సమాజ సేవకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తామన్నారు. మానవత ఉపాధ్యక్షుడు డాక్టర్ యోగిస్వర్ బాబు సంస్థకు సంబంధించిన దస్త్రాలు, వస్తువులు భద్రపరిచేందుకు బీరువా అందిస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. మానవత సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, కన్వీనర్ రంగారెడ్డి, అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్, కార్యదర్శి శివ, కోశాధికారి శ్రీకళ, డైరెక్టర్లు రంగయ్య, రాజారాం, సభ్యులు ఎఫ్బీఓ మధు, తేజేశ్వర్, శసేందర్ రెడ్డి, గంగయ్య, డాక్టర్ అరుణ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి




యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో నగరంలోని మార్కెట్ యార్డు నందు సుంకేసుల చిప్పలూరు కోడూరు గ్రామాలకు చెందిన ఉల్లి రైతులు మార్కెట్ యార్డులోని ప్లాట్ఫారం మీద కాసులు కోసి ఆరబెట్టుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవి సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిషన్ జిల్లా అధ్యక్షులు ఇల్లురు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓబయ్య,శివాలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చిన తుఫాను వల్ల పూర్తిగా పంట దెబ్బతిని దిగుబడి సగానికి సగం తగ్గిపోవడం చాలా బాధాకరమని, ధర కూడా పది రోజుల క్రితం టన్ను 35000 వరకు ఉండి రైతులకు కొంత మేలు జరిగిందని, ప్రస్తుతం 10,000 నుండి 15000 పడిపోవడం వల్ల రైతులు పూర్తిగా నష్టపోవడం జరిగిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని రైతుల నష్టపోకుండా కాపాడేందుకు శీతల గిడ్డంగులు అత్యంత అవసరమని ఈ దిశగా ఉద్యాన శాఖ అధికారులు చర్యలు చేపట్టి శీతల గిడ్డంగులు ఏర్పాటుకు వచ్చినప్పుడే రైతులకు నష్టం కలగకుండా ఉంటుందన్నారు. రైతన్నని ఆదుకునేందుకు ఉల్లి రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు పెట్టుబడి సాయం కింద నష్టపరిహారం ఇవ్వడం ద్వారా ఆ రైతులకు కొంత ఊర్లు జరుగుతుందని, మండలంతో పాటు వివెన్ పల్లి మండలం, పులివెందుల మండలం తదితర మండలాల్లో కూడా రైతాంగం పెద్ద ఎత్తున ఉల్లి సాగు చేశారని వారు గుర్తు చేశారు.

# అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు : ఎస్ఐ



తొండూరు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో అనుమతులు లేకుండా అక్రమ మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక పోలీస్ స్టేషన్లలో ఆదివారం దుకాణ యాజమాన్యులతో ఎస్ఐ పెద్ద ఓబన్న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక సంపాదనకు ఆశపడి అనుమతి లేకుండా మద్యం బాటిళ్లను సరఫరా చేసి వాటిని అమ్మడం చట్టరీత్యా నేరమని,అటువంటి చర్యలకు పాల్పడితే శిక్షార్హులు కాక తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా అనుమతి లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తూ మద్యం అమ్మకాలు చేయరాదని,అతిక్రమిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల కాలంలో ముఖ్యంగా యువకులు తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని,ఇటువంటి వాటికి దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఆయన సూచించారు. పదేపదే చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే పీడీ యాక్టులు కూడా నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 105 దినోత్సవాన్ని జయప్రదం చేయండి : ఏఐటియుసి




రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాపీ మేస్త్రిలు అందరు ఆదివారం ఏఐటియుసి కార్యాలయం వద్ద సమావేశం అయ్యారు. భవన నిర్మాణ కార్మిక ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల పక్షాన 105 సంవత్సరాలుగా పోరాడుతున్న ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవాన్నీ ఈ నెల 31వ తేదిన భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఏఐటియుసి 105 వ దిదోత్సచవాన్ని ఘనంగా జరుపుకోవాలని జిల్లా అధ్యక్షులు గాలి. చంద్రయ్య పిలుపు ఇవ్వడం జరిగింది. అలాగే నాలుగు నెలలుగా ఇసుక లేక, పనులు లేక భవన నిర్మాణ కార్మికులు నాలుగు నెలలుగా ఉపాధి కోల్పోయారు. ఇటీవల నాలుగు రోజుల కింద ఉచిత ఇసుక పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో భావన నిర్మాణకులకు ఉపాధి కూడా ఇటీవలే జీవనోపాది దొరుకుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ నాలుగున్నర సంవత్సరాలు కూడా ఇలాగే ఉచిత ఇసుక విధానాన్ని మాఫీయా భారిన పడకుండా రాష్ట్రాల సరిహద్దులు దాటకుండా నిరంతరం ప్రభుత్వ అధికారులచే పరివేక్షణ కూడా వేగవంతం చేస్తే కార్మికులకు చాలా మంచి జరుగుతుంది. కార్యక్మంలో ఏఐటీయూసీ టౌన్ సెక్రెటరీ సికిందర్, నరసింహా, సుబ్రమణ్యం, మేస్త్రి నన్నే సాహెబ్, జయరాం, నాగభూషణం, గోవిండ్, మేకల రంగన్న, తిప్పన్న, కషిం, కృష్ణ, భూనిపోటి రమణ తెలిపారు.

# ధాత్రి ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయం

## - రీడో స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఐలా ఈశ్వరయ్య



గుర్రంకొండ,మేజర్ న్యూస్ : పీలేరు నియోజకవర్గం,గుర్రంకొండ ఏపీఆర్ఎస్ బాలికల పాఠశాల నందు ఆదివారం ధాత్రి ఫౌండేషన్ ద్వారా 250 మంది విద్యార్థినులకు ఎగ్జామినేషన్ పాడ్స్, జామెట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిల్స్ పదవ తరగతి 35 మంది విద్యార్తినిలకు మోడల్ పేపర్స్ అందించడం జరిగింది.కృషి వికాస్ ఫౌండేషన్ ఫౌండర్ టి.వి.రమణ రీడో స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ డాక్టర్ ఐలా ఈశ్వరయ్యల ద్వారా విద్యార్థులు అందరికీ మోటివేషనల్ క్లాసుని నిర్వహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రణాళికతో కూడిన చదువు అవసరమని అందరూ మెరుగైన విద్య కోసం ఒక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. క్రమశిక్షణ ప్రణాళికబద్ధంగా చదివితే విజయం వారిని వెతుక్కుంటూ వస్తుందన్నారు.ధాత్రి ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు అందిస్తున్న సేవలు అమోఘమని డాక్టర్ స్వాతి చక్రపాణిలని అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ నిరుపేదల విద్య అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్నామని, విద్యార్థులు తమకు అందివచ్చిన అవకాశాలను చక్కగా సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపీఆర్ఎస్ సిబ్బంది టి.వి.రమణ,ఐలా ఈశ్వరయ్య, కో-ఆర్డినేటర్ శంకరయ్య, టీచర్ బి.వి.రమణ ధాత్రీ ఫౌండేషన్ ఫౌండర్ స్వాతి, చక్రపాణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో 333 టపాకాయల దుకాణాలకు అనుమతులు

## - జిల్లా అగ్నిమాపక అధికారి అనీల్ కుమార్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లాలో 333 తాత్కాలిక దుకాణాల ఏర్పాటుకు అనుమతులిచ్చామని అన్నమయ్య జిల్లా అగ్నిమాపక అధికారి అనిల్ కుమార్ తెలిపారు.ఆదివారం మదనపల్లె ఫైర్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, సిబ్బందికి తగు సలహాలు, సూచనలు చేశారు. దీపావళి సందర్భంగా ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాణాసంచ కాల్చేటప్పుడు చిన్నపిల్లలు, పెద్దలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.అనంతరం స్థానిక మిషన్ కాంపౌండ్,బీటీ కాలేజీ గ్రౌండ్, వేంపల్లి, కదిరి రోడ్డులోని మసీదు కాంప్లెక్స్ మైదానాలలో షాపులు ఏర్పాటు చేస్తున్న స్థలాలను పరిశీలించారు.ఇందులో భాగంగా వ్యాపారస్తులకు తగు సూచనలు తెలియజేశారు.టపాసులకు పకడ్భందీగా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ దుకాణాలు ఏర్పాటు ఉండాలని ఆదేశించారు.ఆయన వెంట మదనపల్లె అగ్నిమాపక అధికారి శివప్ప సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కుబడి తీర్చుకున్న గురుస్వామి సోడి వెంకటేసు యాదవ్



లక్కిరెడ్డిపల్లె, మేజర్ న్యూస్ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయ చోటి ఎమ్మెల్యేగా గెలిస్తే లక్కిరెడ్డిపల్లి మండలంలోని చౌటపల్లి నుంచి గంగమ్మ గుడి వరకు పొర్లు దండాలతో గంగమ్మ చెంతకు వస్తానని గతంలో మొక్కు కోవడం జరిగిందని సోడి వెంకటేష్ యాతెలిపారు. దీంతో ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో మండలంలోని చౌటపల్లి నుంచి గంగమ్మ గుడి వరకు వెంకటేశు పొర్లు దండాలతో గంగమ్మ గుడి వరకు వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.... నేను ఎమ్మెల్యేగా గెలిస్తే పొర్లు దండాలతో చౌటుపల్లి నుంచి గంగమ్మ గుడి వరకు వస్తానని అమ్మవారికి మొక్కుకోవడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. సోడి వెంకటేశు పొర్లు దండాలతో గంగమ్మ చెంతకు రావడం గంగమ్మ తల్లి ఆయనను ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యనమల మదన్ మోహన్ , మండల టిడిపి అధ్యక్షుడు జయరాం బషీర్ షఫీ నాయక్ సుధీర్ సిద్ధక వెంకట్రాంరెడ్డి జయచంద్రా రెడ్డి ముక్తార్ అహ్మద్ శ్రీనివాసులు కొండయ్య రామాంజనేయులు తెలుగుదేశం మండల స్థాయి గ్రామస్థాయి కార్యకర్తలు అభిమానులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సైడ్ కాలువలపై తొలగించి బండలను అమర్చండి



రాజంపేట,మేజర్‌న్యూస్: రాజంపేట పట్టణంలో పూడిక తీత కార్యక్రమంలో భాగంగా తొలగించిన బండలను తిరిగి కాలువలపై అమర్చాలని స్థానికులు మనవి చేస్తున్నారు. నెల రోజులుగారాజంపేటలో సైడ్ కాలువల్లో పేరుకుపోయిన పూడికలు యుద్ధ ప్రతిపాదికన తొలగించారు. అయితే పలు ప్రాంతాల్లో కాలువలు పైనుంచి తీసిన బండలను అలాగే పక్కన ఉంచడంతో పిల్లలు అందులో పడే ఉన్నందున, మున్సిపల్ అధికారులు స్పందించి వాటిని యథాస్థానంలో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభించిన సుగవాసి



రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట నియోజకవర్గం టిడిపి బాధ్యులు సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యం లో ఆదివారం మేక వారి పల్లిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుగవాసి మాట్లాడుతూ.. సభ్యత్వం చేసుకుంటే ప్రజలకు కలిగే లాభాలు, సౌకర్యాలు గురించి తెలుపాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గన్నే. సుబ్బ నరసియ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు గీతాంజలి రమణ, చంద్రమౌళి, సంజీవ నాయుడు, లక్ష్మీనారాయణ, టిడిపి కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన దారి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

## - షాజహాన్ బాషాకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె మండలం,కొండామర్రిపల్లి పంచాయతీ ఇసుక నూతపల్లి గ్రామంలో గమ్ ఫ్యాక్టరీ సమీపంలోని రోడ్డును అక్రమార్కులు ఆక్రమించుకుని కబ్జా చేయడంతో గ్రామస్థులు దారిలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తమదారి సమస్యను గ్రామస్తులు శనివారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ,పోలీసు అధికారులతో కలిసి శనివారం రాత్రి దారి సమస్య ఉన్న ప్రాంతాన్ని సందర్శించారు.దారిని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు.వెంటనే కాలనీకి రోడ్డు వేయాలని స్థానిక టీడిపి నాయకులు జయరాం యాదవ్, వెంకటరమణ యాదవ్, కృష్ణమూర్తిను ఆదేశించారు. దీంతో నాయకులు ఆదివారం జెసిబి పెట్టి కాలనీకి రోడ్డు వేశారు.ఎన్నో ఏళ్లుగా సమస్యగా ఉన్న దారి ఏర్పాటు కావడంతో కాలనీ ప్రజలు, మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు.

# ఓన్ వే తీసివేసిన పోలీస్ ఉన్నతాధికారులు

రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట లో గత కొన్ని రోజులు గా ట్రాఫిక్ నియంతరణ లో భాగంగా పోలీస్ ఉన్నతాధికారులు ఓన్ వే విధించి బస్ స్టాండ్ వద్ద పోలీసులను ఉంచి బస్సులను బైపాస్ లో నడపడం తో ప్రయాణికులు బస్సు దిగి ఇంటికి రావలన్న బస్సుల కోసం బైపాస్ కు పోవాలన్న ఆటో వాళ్లకు చెల్లించే చార్జీలు బస్సుల చార్జీల కంటే ఎక్కువగా ఉన్నాయని ప్రయాణికుల కష్టలను వివరిస్తూ సూర్య నేటి దిన పత్రికలో ప్రచురించిన కథనాలను పోలీస్ ఉన్నతాధికారులు పరిగణలోకి తీసుకొని ఆర్టీసీ ఉన్నతాధికారులు పోలీస్ ఉన్నతాధికారులతో చర్చలు జరపడంతో పోలీసు ఉన్నతాధికారులు కష్టాలను సవీనయంగా అర్థం చేసుకుని వన్ వే తీసివేశారు వన్ వే తీసివేసిన సందర్భంగా ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ రేషన్ దుకాణాల కాటాలు తనిఖీ

సిద్ధవటం మేజర్ న్యూస్ మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో మండల రేషన్ షాపుల కాటాలను తనిఖీ చేశామని తూనికల కొలతల ఇన్స్పెక్టర్, రమేష్ కుమార్ రెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధవటం మండలంలోని 16 రేషన్ షాపులకు సంబంధించి కాటాలను తనిఖీ చేసి కొలతలలో వ్యత్యాసం ఉన్న కాటాలను సరిచేసి, సీజ్, చేసి ముద్ర వేశామని అన్నారు కాటాల మీద ఎక్కువ బరువులు ఉంచిన లేదా కాటాలలో స్ప్రింగులు దెబ్బతిన్న, కొలతల్లో వ్యత్యాసాలు చూపిస్తాయి అన్నారు కావున ఏడాదికి ఒకసారి కాటాల కొలతలను సరిచేసుకోవాలని ఆయన అన్నారు అంతేకాకుండా రేషన్ షాపుకు వెళ్లి నిత్య అవసర వస్తువులు తీసుకునే లబ్ధిదారులు కాటా పై రావలసిన రేషన్ సరుకులు తక్కువ పెట్టి తూకం రాళ్లను ఉంచి మోసాలు చేస్తూ ఉంటారని లబ్ధిదారులు గమనించి నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టెక్నీషియన్స్, కొండలరావు, శివకుమార్, రేషన్ షాప్ డీలర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశం

## నూతన బస్సులను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





రాయచోటి, మేజర్ న్యూస్ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు 10 నూతన ఆర్టీసీ బస్సులను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే రోజులలో మరిన్ని నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించి ప్రజలకు సులభతరమైన రవాణా సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రయాణికుల సంక్షేమమే ముఖ్యంగా భావిస్తోందని ఇకనుంచి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యమయిందని రాబోయే రోజులలో ఏపీఎస్ఆర్టీసీని ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో గ్రామాలకు ఆర్టీసీ బస్సులు లేవని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సు సేవలు కల్పించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ నూతన బస్సులు రాయచోటి ఆర్టీసీ డిపో నుంచి హైదరాబాద్ కు 2 ఇంద్ర బస్సులు, మదనపల్లె ఒకటవ డిపో నుంచి ఒక సూపర్ లగ్జరీ, ఒక ఎక్స్ప్రెస్, మదనపల్లె రెండవ డిపో నుంచి రెండు సూపర్ లగ్జరీలు, ఒక ఎక్స్ప్రెస్, పీలేరు డిపో నుంచి ఒక ఎక్స్ప్రెస్, పుంగనూరు డిపో నుంచి రెండు పల్లెవెలుగు బస్సులను నడపడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు బెలూన్లతో అలంకరించిన 10 బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.

# పట్టణ ప్రజలకు ఆహ్లాదం పంచేందుకే నగరవనం

### - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక పుంగనూరు రోడ్డు అటవీ శాఖ ఆధ్వర్యంలో రూపొందిస్తున్న నగరవణాన్ని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వేణుగోపాల్ బాబుతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా సందర్శించారు.అటవీ శాఖ ఆధ్వర్యంలో రెండు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసిన నగరవనం పనుల పట్ల ఎమ్మెల్యే సంతృప్తిని వ్యక్తం చేశారు.పిల్లలు ఆడుకునేందుకు పార్కుతో పాటు,వాకింగ్ ట్రాక్,బుద్ధ ఫౌంటెన్,యోగ సెంటరును నగరవనం పార్కులో అభివృద్ధి చేస్తున్నట్లు ఎఫ్.ఆర్.వో వేణుగోపాల్ బాబు ఎమ్మెల్యేకు వివరించారు.నగరవనం ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన నగరవనం పూర్తయితే పట్టణ ప్రజలతోపాటు దూరప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం,పిల్లలు ఆడుకునే వస్తువులతో పాటు,ఎంత సుందరంగా పార్కును అభివృద్ధి చేయడం చాలా సంతోషమన్నారు. రానున్న రోజులలో మరిన్ని నిధులు తీసుకొచ్చి నగరవనం పార్కును అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాటకొండ గుర్రప్ప నాయుడు,ఏ.ఎస్.ఆర్ థియేటర్ రాజా, జెసిబి వేణు, రెడ్డి రాయల్, సురేంద్ర రెడ్డి,మేస్త్రి మల్లికార్జున,పూలకుంట్ల హరిబాబు,రఘుపతి నాయుడు,బాబు కాలనీ నాయక్,మంజునాథ్ పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి

### – టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ ఎస్.రామమునిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి అన్ని గ్రామాల్లో సభ్యత్వ నమోదుకు కృషి చేయాలని కోరారు. దీంతో పార్టీ పటిష్టతతో పాటు కార్యకర్తలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కొండంత అండగా నిలుస్తుందని, వీరి సంక్షేమం టిడిపితోనే సాధ్యమని చెప్పారు. ప్రమాద భీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచినట్లు హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా టిడిపిలోనే కార్యకర్తల సంక్షేమ నిధి ఉండడం గర్వకారణమన్నారు.

# స్కూల్స్ మేనేజ్మెంట్ స్కూల్స్ సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే




కడప ఎర్రముక్కపల్లె, మేజర్న్యూస్ : ఆదివారం నగరంలోని ఉమేష్ చంద్ర కళ్యాణ మండపంలో అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన విద్యా సదస్సులో ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, పొలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి పాల్గొని, స్కూల్స్ మేనేజ్మెంట్ ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడం జరిగింది. మీ సమస్యల్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖ మంత్రి లోకేశ్ దగ్గరికి తీసుకుని వెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# వైఎస్ షర్మిల రెడ్డిపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎన్డి విజయ జ్యోతి



కలసపాడు మేజర్ న్యూస్ : వై.యస్.షర్మిల రెడ్డి పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి అన్నారు. షర్మిలా రెడ్డి జగన్ వ్యక్తిగత ఆస్తులు విషయంలో మాట్లాడకూడదు అనుకున్నాను కానీ సోషల్ మీడియాలో షర్మిలమ్మను బాధ పెట్టడం చూసి తట్టుకోలేక మాట్లాడుతున్నానరారు. షర్మిలమ్మ ఏమి తప్పు చేసిందని ఆమె అడిగారు. తండ్రి చనిపోయి అన్న జైలుకు పోతే వైకాపాను భుజాలపై ఎత్తుకొని 3200 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన తన కుమార్తెను కుమారుడుని కుటుంబాన్ని వదులుకొని పార్టీ శ్రేయస్సు కోసం అన్న కోసం పాదయాత్ర చేయడం తప్పా? ఇప్పుడు షర్మిలమ్మను విమర్శిస్తున్న నాయకులంతా అప్పుడు ఏమైపోయారని ఆమె అన్నారు. వారి కుటుంబ ఆస్తి పంపకాల గురించి వీరికేమి తెలుసునని అలా మాట్లాడుతున్నారు. ఇంటి ఆడబిడ్డను గౌరవించే సాంప్రదాయం కలిగిన మన సంస్కృతిలో ఆడబిడ్డను కన్నీళ్లు పెట్టించడం కరెక్టా షర్మిలమ్మ ద్వారా వైయస్సార్ పార్టీని నిలబెట్టుకొని పార్టీలో ఏమాత్రం సముచిత స్థానం కల్పించకుండా బయటికి పంపడం కరెక్టా సొంత చిన్నాన్నను చంపిన హంతకులను చట్టానికి పట్టించలేదని సొంత అన్న అయినా నిష్పక్ష పక్షపాతంగా నిలదీయడం తప్ప ? తన తండ్రి ఆశయమైన రాహుల్ గాంధీని ప్రధాని ప్రధానమంత్రి చేయడం కోసం ఆమె కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టడం తప్ప తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కోరిక మేరకు వారు సంపాదించిన ఆస్తి నలుగురి మనవడు మనవరాలకు రాయమనడం తప్ప ? ఆమె తప్పు ఏమి లేకుండా కోర్టుకు వేయడం ఒక అన్న చెల్లికి చేయడం కరెక్టా అనవసరంగా వైఎస్ఆర్సిపి నాయకులు కొందరు తమ స్వలాభం కోసం అన్నా చెల్లెలు జీవితాలతో ఆడుకోకుండా సామరస్యం చేయండి కానీ ఈ సమస్య సమచిపోవాలంటే వైయస్ రాజశేఖర్ రెడ్డి తరువాత వారి సతీమణి విజయలక్ష్మి గారు ఆస్తికి అర్హు లు కాబట్టి వారు ఈ సమయంలో గట్టి నిర్ణయం తీసుకోవలసినదిగా కోరడమైనది ఏది ఏమైనా తండ్రి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రథసారథి అయిన షర్మిలమ్మకి జిల్లా కాంగ్రెస్ పార్టీ కుటుంబం అంతా అండగా ఉంటుందని విజయ జ్యోతి తెలిపారు.

18 సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
గత 18 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : కడప, ఎర్రముక్కపల్లె, రిమ్స్, వ్యవసాయం, ప్రొద్దుటూరు రూరల్, అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, జమ్మలమడుగు అర్బన్, దువ్వూరు, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, కొండాపురం, మైలవరం, పెద్దముడియం, బి. కోడూరు.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# బెల్టుషాపులు పెట్టకుండా దృష్టి సారించాలి

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి


### మండలానికి నాలుగు మద్యం షాపులు.. 40 బెల్టుషాపులు

వేంపల్లె మేజర్‌న్యూస్: మద్యం సిండికేట్ లు బెల్టుషాపులు పెట్టకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం పాలసీ, బెల్టుషాపులపై సీఎం చంద్రబాబు వైఖరి ఉత్తర కుమార ప్రగల్భాలేనని, అరుపులు, ఉత్తుత్తి బెదిరింపులేనని తులసిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మద్యం షాపులు పొందిన వారు డబ్బు కోసం సిండికేట్ గా ఏర్పడి బెల్టుషాపులకు దరఖాస్తులు స్వీకరించి, వేలం, లాటరీ, టెండర్లు వేస్తున్నారన్నారు. కొన్నిచోట్ల దరఖాస్తు ఫీజు రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు ఉందని, ఒక్కొక్క బెల్టుషాపు నెలకు రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు పలుకుతోందన్నారు. దీన్నిబట్టి చూస్తే రానున్న రోజుల్లో మద్యం సెల ఏరులై పారుతుందన్నారు. రాష్ట్రం స్వర్ణాంధ్ర కాదు, మద్యాంధ్ర, ఆటవిక-ఆరాచక ఆంధ్ర అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వికసిత ఆంధ్రప్రదేశ్ బదులు విధ్వంసక, వినాశకర ఆంధ్రప్రదేశ్ అవుతుందన్నారు. బెల్టుషాపుల నివారణకు ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

**వైఎస్ జగన్ కు డబ్బు, అధికార పిచ్చి..**


మాజీ సిఎం వైఎస్ జగన్ కు డబ్బు, అధికార పిచ్చి ఉందని తులసిరెడ్డి ఆరోపించారు. వీటి కోసం జగన్ ఎంతకైనా దిగజారుతారన్నారు. అలాగే ఒకరు వ్రాసిచ్చిన స్క్రిప్ట్ చదవాల్సిన దుస్థితి కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం కుట్ర పూరితం, దీనికి కారణం రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ అని వైకాపా శ్రేణులను రెచ్చగొట్టారని, వైకాపా శ్రేణులు రిలయన్స్ ఆస్తులు, పెట్రోల్, డీజల్ బంకులపై దాడులు చేసి విధ్వంసం సృష్టించినట్లు తెలిపారు. ఆస్తి కోసం కన్నతల్లి మీదనే కోర్టు కెక్కారని, ఎంతటి దుర్మార్గానికైన పాల్పడుతారనేందుకు ఇది ఒక మచ్చుతునక అన్నారు. చంద్రబాబు వ్రాసిచ్చిన స్క్రిప్ట్ ఏపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి చదువుతున్నారని వైకాపా నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్ ఒక వటవృక్షం, దానికి ఊడలు జగన్, చంద్రబాబు లాంటి వాళ్ళని, ఒకరు వ్రాసిచ్చిన స్క్రిప్ట్ చదవాల్సిన అవసరం లేదన్నారు. ఆ మాటకు వస్తే బిజెపి వ్రాసిచ్చిన స్క్రిప్ట్ చదివే అలవాటు వైకాపాకు ఉందని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని వేణుగోపాల స్వామి గుడిలో ఆదివారం బట్టు కాశయ్య ఏఎస్ఐ కుమార్తె భవాని, రణజ్జల వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మండల వైస్ ఎంపీపీ సి. భాష, , మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ భాష, మం, కాశయ్య, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడికి వివేకానంద సేవాశ్రమం ఆశ్రయం



కాశినాయన, మేజర్‌న్యూస్: అవధూత కాశినాయన దాయాది వరుస అయిన సోదరుడి కుమారుడు తిరుపాలు రెడ్డి (80) అనే వృద్ధుడికి వివేకానంద సేవాశ్రమం ఆశ్రయం కల్పించారు. వృద్ధుడు తిరుపాలు రెడ్డిది అవధూత కాశిరెడ్డి నాయన స్వగ్రామం బెడుసుపల్లి ఆయనకు దాయాది వరస అయిన సోదరుడి కుమారుడు. తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోవడంతో దిక్కుతోచక దేశాటన చేశాను. బ్రహ్మంగారి తత్వాలు పాడుకుంటూ భిక్షాటన చేస్తూ కాలం గడిపానన్నారు. బ్రహ్మంగారు కాలజ్ఞానం రాసిన రవ్వలకొండలో జీవిస్తూ ఉండిపోయాను. రాను రాను అక్కడ నాకు ఇబ్బందిగా అనిపించడంతో నా పెదనాన్న కాశి నాయన సమాధి చెంత కాలం గడపాలని జ్యోతి క్షేత్రానికి వెళుతుండగా బస్‌లో ఉన్నవాళ్ళ వివేకానంద సేవాశ్రమం బాగుంటుందని చెప్పారు.. ఇక్కడ చూస్తే సంతోషంగా ఉంది. ఇక తిరగే ఓపిక లేదు. శేష జీవితాన్ని ప్రశాంతంగా ఇక్కడే గడుపుతానని చెప్పడంతో ఆశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ఆప్యాయంగా పలకరించి ఆశ్రమంలో చేర్చుకున్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన మావోయిస్టు బాంబు దాడిలో మృతి చెందిన పాపిరెడ్డి పల్లె గ్రామ నివాసి వీర జవాన్ కొడవటిగంటి రాజేష్ కుటుంబాన్ని పరామర్శించేందుకు నేడు ఉదయం పాపిరెడ్డి పల్లెకు మైదుకూరు శాసన సభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ వస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనవలసినదిగా కోరారు.

## ఆచార్య ఈశ్వర రెడ్డికి కవి సంధ్య ప్రతిభా పురస్కారం



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆచార్యులు ఎన్ ఈశ్వర రెడ్డి కవి సంధ్య ప్రతిభా పురస్కారం" అందుకున్నారు. ఆదివారం యానాంలోని గీతా భవన్ లో జరిగిన కవి సంధ్య స్వర్ణోత్సవ సంచిక ఆవిష్కరణ సభలో పురస్కార ప్రదానోత్సవం జరిగింది. గేయ సాహిత్య విభాగంలో ఈశ్వర రెడ్డి చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కా రాన్ని ఇస్తున్నట్టు ప్రకటించారు. అనేక సామాజిక సందర్భాలకు ఈయన గేయాలను అందించా రు.ఆత్మహత్యలకు పాల్పడకూ డదని, పొగాకు మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, బట్టీ చదువులు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేయవని, మహిళలు చైతన్యంతో ముందుకు సాగాలని, రాయలసీమ రైతుల వలస బతుకులను ప్రపంచానికి తెలియజేసే విధంగా వచ్చిన గేయాలు బహుళ ప్రచారం పొందాయి. "మనసు పాట" గేయ సంపుటిలోని దేశభక్తి గీతాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం 12 వ తరగతికి పాఠ్యంగా ఎంపిక అయ్యింది. కడప ద్విశతాబ్ది ఉత్సవాలు, ప్రపంచ తెలుగు మహాసభలు, శ్రీకృష్ణ దేవరాయ పంచ శతాబ్ది పట్టాభిషేక ఉత్సవాలు, గండికోట ఉత్సవాలు, మొదలైన ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రచార,నృత్య గీతాలు రాశారు.ప్రఖ్యాత కవి డాక్టర్ శిఖామణి, పాండిచ్చేరి పూర్వ మంత్రి అల్లాడి కృష్ణారావు,కవి రచయిత పూర్వ ఐఏఎస్ అధికారి వాడ్రేవు చిన వీరభద్రుడు, ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు దీర్ఘాసి విజయభాస్కర్, కవి సంధ్య సంపాదకులు వరుగు భాస్కర్ రెడ్డి, డా. గూటం స్వామి తదితరులు పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: డిగ్రీ, ఇంజనీరింగ్, బి-ఫార్మసీ వంటి ఉన్నత విద్యకు సంబందించి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం అంకన్న కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కడప నగరంలో పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన విద్యార్థులు చదువులు కొనసాగించడానికి తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొన్నారని గత ప్రభుత్వ బకాయిలు రూ.3480 కోట్లు స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉన్నాయ న్నారు.ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభమై 1, 3, 5 సెమిస్టర్లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివ ర్సిటీల నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. ఇప్పటికే పలు ప్రైవేట్ కళాశాలలో యాజమా న్యాలు పెండింగ్ లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థుల పై ఒత్తిళ్లు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న రీయంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పిడియస్ యు అన్నమయ్య జిల్లా నాయకుడు స్వరూప్ తేజ, పిడియస్‌యు నగర నాయకుడు మహేష్ పాల్గొన్నారు.

## జానపద కళలు రాయలసీమ అపూర్వ సంపద

### డా.. మూలె రామమునిరెడ్డి



కడప ఎర్రముక్కపల్లె,మేజర్‌న్యూస్: జానపద కళలు రాయలసీమ అపూర్వ సంపదని, అది శ్రామిక సంపదని విశ్రాంత తెలుగు పండితులు డా..మూలె రామమునిరెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో 137వ సదస్సు నిర్వహింపబడింది.ఈ కార్యక్రమం లో 'రాయలసీమ జానపద కళావైభవం' అనే అంశంపై డా మూలె రామమునిరెడ్డి ప్రసంగించా రు. సభాధ్యక్షత వహించిన సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ జానపద సాహిత్యం, కళలు నిత్యజీవితంతో ముడిపడి నవన్నారు. స్త్రీలు ప్రదర్శించే కళలకు సంబంధించిన కొన్ని పాటలు పాడి విశ్లేషించారు. ఆ తర్వాత వక్త డా మూలె రామము నిరెడ్డి తన ప్రసంగంలో భారతదేశం వ్యవసాయ ప్రధానమైన దేశమని, అందువల్ల శ్రమను మరవడానికి మౌఖిక సాహిత్యం పుట్టిందన్నారు. జానపద విజ్ఞానంలో భాగంగా జానపద సాహిత్యం, సాంఘిక ఆచారాలు, వస్తు సంస్కృతి, జానపద కళలు వంటి అంశాలు పరిగణనలోకి వస్తాయని, కోలాటం, చెక్కభజన, జట్టిజాము, తోలుబొ మ్మలు, యక్షగానం, పగటి వేషాలు మొదల్కెనవి జానపద కళలని తెలిపారు. ఈ కళారూపాల గురించి వివరించారు. రౌద్రం, బీభత్సం తప్ప తక్కిన రసాలన్నీ ఈ కళారూపాల్లో కనిపిస్తాయన్నారు. రాయలసీమ కళారూపాల్లో 'జట్టిజాము' ప్రముఖమైందని, దీన్ని మహిళలు రాత్రివేళల్లో ప్రదర్శిస్తారన్నారు. సంక్రాంతి పండుగరోజున అందమైన ముగ్గులు వేసి మధ్యలో గొబ్బెమ్మను పెట్టి పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి పదిమంది యువతులు 'గొబ్బియల్లో... గొబ్బియల్లో... అంటూ చప్పట్లు కొట్టుకుంటూ చుట్టూ తిరుగుతారని, ఇది స్త్రీల కళారూపమన్నారు. ఇందులో పాడుకునే పాటల్లో కథలు, గాథలూ, ప్రేయసీ ప్రియుల ప్రేమ కలాపాలు మొదల్కెన సాంఘిక, పౌరాణిక, చారిత్రక గాథలు ఉంటాయన్నారు. పలు జానపద కళలకు సంబంధించిన పాటలు పాడుతూ అందులో నిక్షిప్తమైన రాయలసీమ జీవన విధానాన్ని, ఆచారాలను, సంప్రదాయాలను తెలియజేశారు.ముందుగా వక్త డా మూలె రామమునిరెడ్డిని పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, సహాయ పరిశోధకులు డా భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డా చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు జి.హరి భూషణ రావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకటరమణ, సిబ్బంది కలసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోవిందరెడ్డి, ఎస్.ఆర్.ప్రతాపరెడ్డి, శివశంకర్‌రెడ్డి, రాజారెడ్డి, కొత్తపల్లె రామాంజ నేయులు, కరీముల్లా, ముడియం కిశోర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సిక్స్‌వేలో వైట్ కాలర్ దోపిడీ






### భూముల్లో లేని పంటలు... కాగితం లో ప్రత్యక్షం - కరెన్సీ కట్టలు బరువుచూస్తేనే...నష్టపరిహారం
### డబ్బులు ఇవ్వకుంటే..భూమి నీది కాదు - భూసేకరణ లో అంతులేని అక్రమాలు
### ఈ అక్రమాల తెరవెనుక రెవెన్యూ

పోరుమామిళ్ళ రూరల్, మేజర్‌న్యూస్ : సిక్స్ వే జాతీయ రహదారి నిర్మాణ భూసేకరణ లో వైట్ కాలర్ దోపిడీ గాళ్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. వారి దోపిడీకి అంతులేకుండా పోయింది.వీరికి రెవెన్యూ అధికారులు గాడ్ పాదర్లుగా ముందుండి నడిపిస్తున్నారు. కరెన్సీ కట్టలతూకం బట్టి ఇక్కడ నష్టపరిహారం మంజూరుకు సిపారస్సులు వెళ్తాయి.భూములు కోల్పోయిన అసలైన రైతుల దగ్గర కరెన్సీ కట్టలు కన బడకుంటే అసలు భూమి నీది కాదు, ఇతరులదని,వారికి పట్టాలు,ఆన్ లైన్ నందు ఉన్నాయంటూ ఓ దళారి ద్వారా బెదిరించడం జరుగుతుంది.భయపడి అప్పో సప్పో తెచ్చి ఇస్తే సిపారస్సు లేకుంటే అప్పటికప్పుడు పేక్ పట్టాలు పుట్టించడం,వారిపేరు ను సిపారస్సు చేయడం ఇద్దరిమధ్య ఘర్షణ పెట్టి తమాషా చూస్తున్నారు. మన రెవెన్యూ అధి కారులు. మొత్తానికి సిక్స్‌వే జాతీయ రహదారి వారికి భూములు కోల్పోయిన వారికి కాకుండా తెల్లకాగితాల్లో నల్లక్షరాలు చేసే రెవెన్యూ అధికారులు,దళారుల కు కాసులు కురిపిస్తున్నాయి అంటే నమ్మశక్యం కాదు కదా అవును అది అక్ష రాలా పచ్చి నిజం. ఇది ఎక్కడో చూడాలి అనుకుంటే కడపజిల్లా పోరు మామిళ్ళ మండలానికి వెళ్లాల్సిందే. అనంతపురం నుండి అమరావతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం తోసిక్స్ లైన్ జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు విడుదల చేసింది.ఈజాతీయ రహదారికి కావాల్సిన భూములు కేటా యించే విషయంలో రెవెన్యూ, దళారుల దనాశకు సర్వేలో అంతా గోల్ మాల్ చేసి ప్రభుత్వ భూమిని ఏదో ఒక రైతు పేరుతో అప్పటిక ప్పుడు పట్టాలు చేసి అధికారులు దోచుకున్నవైనం చీకటి పొరలు చీల్చుకొని వెలుగులో కి వచ్చింది. అది ఏమంటే మాకు తెలియ దుఅంటారుమనరెవెన్యూపెద్దలు.బ్రహ్మంగారి మ ఠం మండలం కేశవాపురం,వెంక టాపురం మధ్యలో ఉన్న కుంటవద్దనుంచి అంతా.. కుంట పోరంపోకు ...,ఎర్ర వంక పోరంపోకు... సగిలేరు నది పోరం పోకు.. పొలాలు ...అలాంటి పొలాలకు రైతుల పేరుతో అప్పటికప్పుడు దొంగ" డికెటి"పట్టాలు సృష్టించి కోట్ల రూపాయలు దోచుకున్న వైనం ఇది. 2023 జూన్ నుంచి నవంబర్ 30 వరకు ఈ "సిక్స్" లైన్ జాతీయ రహ దారి నిర్మాణ భూసేకరణ లో రెవెన్యూ అధికారులు చేతివాటం ప్రదర్శించి వంకా... కుంట... ఏరు అనే విధానం తెలియకుండా... ఆయా పోరంబోకు స్థలాలను ఎవరో ఒక రి పేరు అప్పటిక ప్పుడు దొంగ పట్టాలు సృష్టించి ఎకరాకు పది లక్షలు ..వంతునదాదాపు 50 ఎకరాల పొలానికి ప్రభుత్వానికి శఠగోపం పెట్టారు. బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని బోగ్గుల వారి కుంట పై భాగం నుంచి సగిలేరు దాటినంతవరకు కొన్ని ఎకరాలు... పోరుమామిళ్లమండల పరిధిలోని పేరమ్మగారి పల్లి సమీపము వరకు కొన్ని ఎకరాలు అంటే దాదాపు 50 ఎకరా లకు పైగా..బీకోడూరు మండలంలో మరి కొన్ని ఎకరాలుఉన్నాయి... ఆమండ ల డిప్యూటీ తహశీల్దార్ ,మండలసర్వేయ ర్ గా ఉన్న వ్యక్తి అటు మండల పరిధి లోని విఆర్ఓలు, ఆర్ఐలు, సర్వేయర్లు కుమ్మక్కై దాదాపు 50 ఎకరాల ప్రభుత్వ భూమిని అంటే అప్పటి వరకు ఉన్నపొలా న్ని దొంగ పట్టాలు సృష్టించి దాదాపు 5 కోట్ల రూపాయల పైగానే కుంభకోణానికి పాల్పడ్డారనే ఆరోపణలు బహిరంగంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.ఈ కుంభ కోణం వెనక పోరుమామిళ్ళ మండల డిప్యూటీతహశీల్దార్,సంజీవరెడ్డి,మండల సర్వేయర్ జానీలు, బ్రహ్మంగారి మఠం. రెవెన్యూ సిబ్బంది .బి.కోడూరురెవెన్యూ సిబ్బంది ఉన్నారని తెలుసుకున్న బాధి తులు ఈ ప్రాంత ప్రజలు,రైతులు ఇంత దారుణమైన పరిస్థితి ఏమిటని వాపోతు న్నారు.ప్రభుత్వ భూమిని కూడా రెవెన్యూ అధికారులుసొమ్ముచేసుకుంటున్నారు ...అంటే కాపలా ఉండవలసిన కాపలా దారులే రాత్రికి రాత్రి చెట్టుకాయలుఅమ్ము కుంట ఎన్నట్లు... ఆ అధికారులే ప్రభుత్వ భూమిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటు న్నారు.. అంటే వీరు ప్రభుత్వానికి ఆదా యం చేయడానికి ఉన్నారా!? వారి స్వలా భపేక్ష కోసం పనిచేస్తున్నా రా? అనేవిషయం తేల్చాల్సి ఉంది.పోరుమామిళ్ళ మండలం లో ప్రస్తుతం బదిలీపై వెళ్లిన డిప్యూటీ తహశీల్దార్ సంజీవరెడ్డి, మండ ల సర్వేయర్ జానీ లు భూసేకరణ నిధు ల్లో భారీగా దోచుకెళ్లినట్లు భాదితులు కన్నీరు మున్నీరుగా వాపోతున్నారు. వీరు చెన్నారెడ్డి పేటకు చెందిన తిమ్మారెడ్డి నర సింహారెడ్డి అనే వ్యక్తిని దళారీగా పెట్టుకొని ఈదోపిడి యథేచ్ఛగా సాగి స్తున్నారు. ప్రతి రోజు ఈదళారీ ఉదయం పోరుమామిళ్ళ తహశీల్దార్ కార్యాలయం అధికారులు రాక మునుపే ఉం టారు. అక్కడ ఈ అధికారులు తయారు చేసిన ఫైళ్లు అన్ని తీసుకొని మధ్యాహ్నం నుండి బద్వేలు ఆర్డీఓ కార్యాలయంలో ప్రత్యక్షమవుతారు. అక్కడ ఎవరి వాటా వారికి ఇచ్చి ఫైళ్లు కది స్తారు. ఇలా ఎలాంటి పంటలు వేయ కున్నా ,వేసినట్లు ప్రభుత్వకళాశాలు,స్కూల్లో భూమి పోతే భినామి పేర్లు పెట్టి నష్ట పరిహారం మంజూరు చేయించి పంచుకు న్నట్లు తెలు స్తోంది.పుల్లివీడు గ్రామపంచాయతీలోని పేరమ్మగారి పల్లి గ్రామానికి చెందిన సనమాల చెన్నయ్య అనే దళితు నికి చెందిన బొప్పాపురం గ్రామ రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్ 271-3లో 3.58 ఎకరములు భూమి ఉంటే భూసేకరణ లో 3.10 ఎకరములు భూమి కోల్పోయారు. ప్రభుత్వం వారు నష్టపరిహారం మంజూరు చేశారు. అయితే డిప్యూటీతహశీల్దార్ సంజీవరెడ్డి, మండల సర్వేయర్ జానీ, దళారి నరసిం హారెడ్డి ద్వారా రాయబారం పెట్టారు. లక్షకు ముప్పైవేలు ముందుఇస్తే నష్టపరి హారం చెక్కు ఇప్పిస్తామని పంపా రు.అంత నేను ఇచ్చుకోలేనని చెప్పగా ఈభూ మి నీది కాదు అంటూ బొప్పాపు రం గ్రామానికి చెందిన పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అబ్బి రెడ్డి భార్య లక్షుమ్మ పేరుతో భూమి ఉంద ని, రాత్రిరాత్రే ఆన్ లైన్ లో మార్చి దొంగ పట్టాలు పుట్టించి నష్టపరిహారం రాకుండా చేశారు.పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందినసర్వే నెంబర్ 58-1,2,124,125,126,127-2,59-1,261-1,2లలో మొత్తం48.65 ఎకరాల్లో దాదాపు 2ఎకరాల్లో సిక్స్ వే భూసేకరణ లో పోయింది.నష్టపరిహారం వస్తే డిగ్రీ కళాశాల కు రావాలి కానీ ఎటువంటి సంబంధం లేని చెన్నుపల్లి శ్రీనివాసులు రెడ్డి కి 0.21 సెంట్లలో కాంపౌండ్, గేటు, టేకుచేట్లు పోయినట్లు 2197824 రూపా యలు,0.275 సెంట్లు కల్లూరి జయరామి రెడ్డికి,0.25 సెంట్లు కల్లూరి మద్దిరెడ్డి, 0.175 సెంట్లు కల్లూరి సుబ్బారెడ్డి, సర్వేనెం బర్1177-2లో చుక్కల భూమి అయితే శ్రీనివాసులు రెడ్డి 21.97లక్షలు సర్వే నెంబర్1309-4లో 0.4 సెంట్లు ఎలాంటిపొలంలేని చెన్నుపల్లి రుక్మిణమ్మ, సర్వే నెంబర్ 1209-2 లోతమ్మిశెట్టి జయరామయ్య కు 6 లక్షలు,సర్వే నెంబర్ 58-లో బాలకృష్ణ కు12.74 లక్షలు,సర్వే నెంబర్ 1188 కొండకు,1185-1ఏ లో 2.46 ప్రభుత్వ రస్తా అయితే ఎలాంటి పట్టాలు లేవు ఆన్ లైన్ లో రస్తా అని ఉంది కానీ దొంగ పట్టాలు తయారు చేసి 1569646 రూపాయలు తీసుకున్నారు. భూసేకరణ లో ఎలాంటి భూమి పోకున్నా శ్రీనివాసులు రెడ్డికి21.97లక్షలు, రంతు బాష 15.69లక్షలు,పప్పిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి 22.92 లక్షలు మంజూరు అయ్యిం ది.ఇలా దానిమ్మ తోటలు,జామతోటలు, నిమ్మతోటలు,టేకు చెట్లు,వేపచెట్లు,ఇతర విలువైన చెట్లు భూసేకరణ లో పోయి నట్లు రాసి అందినకాడికి దండుకున్నారు. భూములు కోల్పోని వారివి కోల్పోయి నట్లు బద్వేలు రెవెన్యూ డివిజన్ లో పోరుమామిళ్ళ మండలానికి చెందిన ఓ డిప్యూటీ తహశీల్దార్ ఇందులో చక్రం తిప్పి భారీగా ప్రభుత్వ నిదులు పక్కదారి పట్టేలా చేశారు అనే ఆరోపణలు వినిపి స్తున్నాయి.ఈ సిక్స్ లైన్ భూ సర్వే లో జరిగిన అవకతవకలను నివారించేందుకు జిల్లా ఉన్నదా అధికారులు వెంటనే చర్యలు తీసుకుని రోడ్డు పనులను ఫస్ట్ నిలిపివేసి జరిగిన కుంభకోణాన్ని తేల్చవలసిన విషయం ఎంతైనా ఉంది.. లేనిపక్షంలో ఈ ప్రాంత రైతులే ఆ రోడ్డుపనులను నిలుపుదల చేస్తామని అంటున్నారు.పూర్తిస్థాయిలో విచారణ చేస్తారో లేదో వేచి చూద్దాం.

### మాకు నష్టపరిహారం రానివ్వలేదు.



మాకు ఎలాంటి భూమి లేదు ప్రభుత్వం బొప్పాపురం పొలంలో ఇచ్చిన భూమి ఉండేది.కానీ లక్ష కు30 వేలు డిప్యూటీ తహశీల్దార్ సంజీవరెడ్డి, సర్వేయర్ జానీలు దళారి నరసింహారెడ్డి ద్వారా ఆడి గించారు. నేను ఇవ్వలేనని చెబితే నాభూ మిలో వేరే వారికి పట్టాలు దొంగవి పుట్టిం చి, నాఖాతా నెంబర్ తప్పు అని పెం డింగ్ పెట్టి ఇబ్బందులు పాలు చేశారు.

– సనమాల చెన్నయ్య భూమి కోల్పోయిన బాధితుడు.

# కళాకారునికి కృషి పట్టుదల అవసరం


### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్ మేజర్ న్యూస్: రంగస్థల నటునిగా, లఘు చిత్ర దర్శకునిగా ప్రతిభను చాటి నటీనటులను, దర్శకులను, కెమెరామెన్లను, గాయకుల ను,కళారంగానికి పరిచయం చేసిన ఏవీఎస్ రాజుకు నటకళాతపస్వి పురస్కారాన్ని ఇచ్చి ప్రతిభకు పట్టం కట్టారని వైయస్సార్ జిల్లా రచయి తల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం కడపలో పెన్షనర్స్ కార్యాలయంలో మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం, శ్రీ భాగ్యరత్న ఫౌండేషన్ వారు ఏవీఎస్ రాజు కు నటకళా తపస్వి పురస్కారం ప్రదానం చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ 1987 నుండి లఘు చిత్ర దర్శ కునిగా రాజు ఆడపిల్లంటే అంత అసహనమేల, ఒంటిమిట్ట రాములోరి చరిత్ర మొదలైన 100కు పైగా లఘు చిత్రాలు నిర్మించా రన్నారు. సభాధ్యక్షులు, మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు,విద్వాన్ డాక్టర్ గానుగ పెంట హనుమం తరావు మాట్లాడుతూ రాజుగారు గూడూరు సావి త్రి, ఈమని శివనాగిరెడ్డి, కమ్ము సోదరులు, బుర్ర సుబ్రహ్మణ్య శాస్త్రి మొదలైన ఉద్దండుల సరసన నటించడం నిజంగా అభినందనీ యమన్నారు. రాష్ట్ర అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ రాజు రంగస్థలం నటుడిగా కాకుండా సినిమాల్లో కూడా నటించడం గర్వించదగిన అంశమని ఆయన జీవి తం భావితరాల వారికి ఆదర్శం అని అన్నారు. కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి రాజు పై నవరత్నాలు అనే పేరుతో పద్యాలు రాసి ఆలపించారు.. సంస్థ వారు రాజును శాలు వా,పూలమాల,ప్రశంసా పత్రం, సర్టిఫికెట్, పదివేల రూపాయలు నగదు బహుమతితో ఘనంగా సత్కరించారు, రాజుగారు తన స్పందనలో సంస్థ వారికి కృతజ్ఞ తలు చెప్పారు. స్వరూపారాణి సభ నిర్వహించారు. కార్యక్రమంలో సాహితీ మిత్రులు,కళాకారులు పాల్గొన్నారు.

# ఏఐటియూసి గోడపత్రాలు విడుదల

### జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కే.సి బాదుల్లా




వేంపల్లె, మేజర్ న్యూస్: ఈనెల 31న జరిగే ఏఐటియూసి ఆవిర్భావ దినో త్సవ గోడపత్రాలు విడుదల చేసినట్లు జిల్లా ఉప ప్రధా న కార్యదర్శి కేసి బాదుల్లా తెలి పారు. ఆదివారం స్థానిక జడ్పీ పాఠశాల ఆవరణంలో ఆయన గోడపత్రాలు విడుదల చేశారు. అనంతరం మాట్లాడు తూ కార్మికుల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న ఏఐటియూసి 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహించేందుకు కార్మిక శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను సాధించేందుకు పోరాట స్ఫూర్తిని అందించాల్సిన సమయం ఆసన్నమైందని, మతోన్మాదాన్ని కార్మికవర్గంలో రెచ్చగొడుతున్నారని ఆందోళన చెందారు. లౌకిక ప్రజాస్వామ్యం, న్యాయం, ప్రమానత్వం కోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ మండలి పునరుద్ధరణ కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు, కోశాధికారి నాగేశ్వరరావు, ఏఐటియూసి సభ్యులు సుబ్బరాయుడు పాల్గొన్నారు.